




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States








సంపుటి : 23 | సంచిక : 306 | ది. 4-2-2025 | విజయవాడ | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


# వికసిత్ భారత్‌కు కేంద్ర బడ్జెట్‌తో బాటలు

- ఏపీకి ఆక్సిజన్ అందించేలా బడ్జెట్ కేటాయింపులు
- గత విధ్వంస పాలనతో 30 ఏళ్లు వెనకపడిన ఏపీ
- ఇప్పుడే నిలదొక్కుకుంటున్నాం.., 15% వృద్ధి రేటు లక్ష్యం
- ఢిల్లీలో ఎక్కడ చూసినా అపరిశుభ్రతే... అదే మైనస్
- పాలనా వైఫల్యంతో ఢిల్లీ ఉక్కిరిబిక్కిరి.. బీజేపీ గెలుపుతోనే అభివృద్ధి, సంక్షేమం
- ఢిల్లీలో మీడియా సమావేశంలో ఏపీ సీఎం చంద్రబాబు వెల్లడి



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3 (వార్తాప్రభ) :** 'వికసిత్ భారత్ 2047 లక్ష్యాన్ని చేరుకునేలా కేంద్ర బడ్జెట్ ఉంది. బడ్జెట్‌లో ఏపీకి కేటాయింపులు చూస్తే వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ప్రధాని మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం ఇచ్చిన ఆక్సిజన్‌లా ఉంది. కేంద్రం అందిస్తున్న ఆర్థిక చేయూతతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే మా ముందున్న లక్ష్యం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఢిల్లీలో సోమవారం మీడియాతో మాట్లాడారు. 2025-26 బడ్జెట్, ఏపీకి కేంద్రం అందిస్తున్న సాయాన్ని వివరించారు. ఇప్పటికే ప్రపంచమంతా మన దేశం వైపు చూస్తోందని, 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**ఏపీకి మేలు చేసేలా కేంద్ర బడ్జెట్..** ఏపీకి అన్ని విధాలా మేలు చేసేలా కేంద్ర బడ్జెట్ ఉంది. ఏఐ, గ్రీన్ ఎనర్జీ వంటి వినూత్నమైన పాలసీలతో మోదీ ప్రభుత్వం ముందుకెళుతోంది. దేశమంటే మట్టికాదోయ్ - దేశమంటే మనుషులోయ్ అని తెలుగుకవి గురజాడ అప్పారావు చెప్పిన సూక్తిని బడ్జెట్ తొలి వ్యాఖ్యల్లో ప్రస్తావించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను. అమరావతికి ఈ ఏడాదిలోనే రూ. 15 వేల కోట్లు కేటాయించబోతున్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు ఇచ్చి కేంద్రం ఆదుకుంటుంది. పోలవరం ప్రాజెక్టుకు రూ.12,157 కోట్లు ప్రకటించిన కేంద్రం ఈ బడ్జెట్ లో రూ. 5,936 కోట్లు కేటాయించింది. విశాఖ స్టీల్ ను ఆదుకునేందుకు బడ్జెట్ కు ముందే కేంద్రం రూ. 11,440 కోట్ల ప్యాకేజీ ప్రకటించింది. ఈ బడ్జెట్ లో రూ. 3,295 కోట్లు కేటాయించారు. విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు, విశాఖ-చెన్నై కారిడార్ కు రూ.285 కోట్లు కేటాయించారు. విశాఖ రైల్వే జోన్ భవనాలకు శంకుస్థాపనలు చేశారు. కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ కారిడార్ల అభివృద్ధికి రూ. 5 కోట్ల నిధులు ప్రకటించారు.

**ఏపీ అభివృద్ధే లక్ష్యం, విమర్శలు పట్టించుకోం..** గత విధ్వంస పాలనతో అభివృద్ధిలో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కుపోయింది. విభజనతోనే కాదు... గత ప్రభుత్వ విధ్వంసంతో ఏపీ దెబ్బతింది. సంపద దోచుకునే వాళ్లు కాదు... పంచేవాళ్లు కావాలి. ఇప్పుడిప్పుడే నిలదొక్కుకుంటున్నాము. 7 నెలల్లో రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాము. 15 % వృద్ధి రేటు లక్ష్యంగా ముందుకెళుతున్నాము. దావోస్ పర్యటన విజయవంతమైంది. పలు అంతర్జాతీయ పరిశ్రమలు ఏపీకి రాబోతున్నాయి. ఉద్యో, ఉపాధి కల్పన ధ్యేయంగా అడుగులు వేస్తున్నాం. అభివృద్ధి , సంక్షేమం రెండూ సమానంగా ప్రజలకు అందిస్తున్నాము. ఏఐ, గ్రీన్ ఎనర్జీ, అగ్రికల్చర్, జీరో పావర్టీ, ఎంఎస్ఎంఈల విషయంలో కేంద్రం ఆలోచనలకు తగ్గట్టు ఏపీ అనుసరిస్తోంది. కొందరు రాజకీయ లబ్ధి కోసం బడ్జెట్‌లో ఏపీకి చేసిన కేటాయింపులపై విమర్శలు చేస్తున్నారు. బడ్జెట్‌లో ఏపీ పేరు ప్రస్తావనపై మాట్లాడుతున్నారు. కేంద్రం మన రాష్ట్రానికి నిధులు కేటాయించి ఆదుకోవడం ముఖ్యం కానీ ప్రతిసారీ పేరు చెప్పాల్సిన అవసరం లేదు. కేంద్రం ఇచ్చే చేయూతతో దేశంలోనే ఏపీని నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతాం. 15 శాతం వృద్ధి రేటు లక్ష్యంగా పెట్టుకున్నాం.

**ఢిల్లీ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం..** ఢిల్లీ మన రాజధాని. మనందరి ఆత్మ గౌరవం. మన దేశానికి వచ్చే విదేశీయులు ముందుగా వచ్చేది ఢిల్లీకే. గత పదేళ్లుగా పాలనా వైఫల్యంతో ఢిల్లీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ప్రపంచంలోనే అత్యధిక వెదర్ పొల్యూషన్, పొలిటికల్ పొల్యూషన్ ఢిల్లీలోనే ఉంది. చేసిన పనులు ఫలితాలు ఇవ్వకపోవడంతో కేజ్రీవాల్ ఏవేవో చెప్పి ప్రజల్ని పొల్యూట్ చేయాలని చూస్తున్నారు. ఢిల్లీ గల్లీల్లో మురికినీరు, మంచినీరు కలిసిపోవడంతో ప్రజలు కలుషిత నీరు తాగుతున్నారు. ఢిల్లీలో ఎక్కడ చూసినా అపరిశుభ్రతే కనిపిస్తోంది. యమునా నది మొత్తంగా కలుషితమైంది. వాయు కాలుష్యం అయితే భరించలేని స్థితిలో ఉంది. ఢిల్లీకి ఎవరూ వచ్చేందుకు ఇష్టపడటం లేదు. బీజేపీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం కనుక ప్రజలు ఆలోచన చేయాలని సీఎం చంద్రబాబు అన్నారు.

# హవ్వ! ఏబీవీకి నామమాత్రపు నామినేటెడ్ పోస్టా?



**అమరావతి,ఫిబ్రవరి 3 (వార్తాప్రభ) :** ఏపీ రాజకీయాలపై అవగాహన ఉన్నవారికి ఏబీ వెంకటేశ్వరరావు పేరు సుపరిచితమే. తెలుగుదేశం హయాంలో ఇంటెలిజెన్స్ చీఫ్‌గా పనిచేశారు. ఆ సమయంలో వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి, ఆ పార్టీ నేతలు ఏబీవీపై అప్పట్లో తీవ్ర ఆరోపణలు చేశారు. 2019 ఎన్నికల సమయంలో వైసీపీ ఫిర్యాదులతో ఈసీ ఆయన్ను బదిలీ చేసింది. ఆ తరువాత వైసీపీ అధికారంలోకి రావటం.. జగన్ ముఖ్యమంత్రి కావడంతో ఏబీవీకి కష్టకాలం మొదలైంది. జగన్ అధికారంలోకి వచ్చిన కొద్దిరోజులకే ఏబీవీపై తప్పుడు ఆరోపణలతో సస్పెన్షన్ వేటు వేశారు. ఇంటెలిజెన్స్ చీఫ్‌గా ఉన్న సమయంలో రక్షణ, నిఘా పరికరాల కొనుగోలులో అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ ఏబీవీపై వైసీపీ ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. అప్పటి నుంచి జగన్ వర్సెస్ ఏబీ వెంకటేశ్వరరావు అన్నట్లుగా ఆయన కోర్టుల్లో పోరాటం చేశారు. చివరికి ఏబీ వెంకటేశ్వరరావు విజయం సాధించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆయనకు మంచి రోజులు స్టార్ట్ అయ్యాయని అంతా భావించారు. వైసీపీ హయాంలో సస్పెన్షన్ లో ఉన్నకాలంలో ఆయనకు నిలిపివేసిన జీత భత్యాలన్నింటినీ ఇవ్వాలని ఇటీవల కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. తాజాగా నామినేటెడ్ పోస్టు కూడా ప్రకటించింది. అయితే, ఆ నామినేటెడ్ పోస్టు పట్ల ఏబీ వెంకటేశ్వరరావుతో పాటు ఆయన అభిమానులు తీవ్ర అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏబీ వెంకటేశ్వరరావు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆయనపై జగన్ కక్షపూరితంగా వ్యవహరించారు. తప్పుడు కేసులతో ఆయన ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యహరించారు. అయితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏబీ వెంకటేశ్వరరావుకు వెంటనే న్యాయం జరుగుతుందని కూటమి నేతలు, ఆయన అభిమానులు భావించారు. కానీ, ఏడు నెలల తరువాత ఏబీకి ఊరట దక్కింది. ఆయనపై నమోదైన అభియోగాలకు సరైన ఆధారాలు లేవని, విచారణను వెనక్కు తీసుకుంటున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. అలాగే వైసీపీ హయాంలో సస్పెన్షన్ లో ఉన్న కాలమంతా ఆన్ డ్యూటీగానే ప్రకటించి అప్పట్లో ఆయనకు నిలిపివేసిన జీత భత్యాలన్నింటినీ ఇవ్వాలని ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. కొంచెం ఆలస్యంగానైనా ఏబీకి న్యాయం జరిగిందని అంతా భావించారు. ఇక కీలక పోస్టు ఇచ్చి కూటమి ప్రభుత్వం ఆయన సేవలను వినియోగించుకుంటుందని అంతా అనుకున్నారు. అయితే ఆయనుకు పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా నామినేటెడ్ పోస్టు ఇవ్వడం పట్ల సర్వత్రా ఆశ్చర్యం, నిరసన వ్యక్తం అవుతోంది. ఈ పదవిపై ఏబీ వెంకటేశ్వరరావు అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. కూటమి ప్రభుత్వం ఆయన స్థాయికి తగిన పోస్టు ఇవ్వలేదన్నపరిశీలకులు సైతం విశ్లేషిస్తున్నారు. వైసీపీ హయాంలో పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ పదవిని ఓ జడ్పీటీసీకి జగన్ మోహన్ రెడ్డి కట్టబెట్టారు. ఆ పదవికి ఉన్న ప్రాధాన్యత అలాంటిది. ప్రభుత్వం ఏబీవీ అనుభవాన్ని సరిగా వాడుకోవడం లేదనీ, ఏదో మొక్కుబడి తంతుగా ఓ పదవి కట్టబెట్టి చేతులు దులిపేసుకుందని అంటున్నారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో ఏబీవీపై రెండు దఫాలుగా సస్పెన్షన్ వేటు పడింది. 2020 ఫిబ్రవరి 2వ తేదీ నుంచి 2022 ఫిబ్రవరి 7వ తేదీ వరకూ మొదటి సారి, రెండో విడతలో 2022 జూన్ 28 తేదీ నుంచి 2024 మే 30 తేదీ వరకూ మరోసారి సస్పెన్షన్ వేటు వేసింది. అలా నాలుగేళ్లకుపైగా ఆయన సస్పెన్షన్ లోనే ఉన్నారు. మొత్తం ఐదేళ్ల పాటు ఆయనకు పోస్టింగ్ లేదు. అంతేకాదు.. ఆయన్ను డిస్మిస్ చేయాలనికూడా కేంద్రానికి జగన్ ప్రభుత్వం సిఫారసు చేసింది. అయితే కేంద్రం ఆ సిఫారసును పట్టించుకోలేదు. రిటైర్మెంట్ ముందురోజు కోర్టు ఉత్తర్వుల కారణంగా ఆయనకు పోస్టింగ్ ఇవ్వాల్సి వచ్చింది. రిటైర్మెంట్ రోజు పోస్టింగ్ చేపట్టి అదేరోజున ఆయన రిటైర్ అయ్యారు. అయితే ఐదేళ్ల పాటు ఆయన పడిన బాధలు అలాగే ఉన్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆలస్యంగానైనా ఆయనకు ఉపశమనం లభించింది అనుకునేలోగానే ఓ అప్రాధాన్య పోస్టును ఆయనకు ఇచ్చి తెలుగుదేశం ప్రభుత్వం కూడా అవమానించిందని అంటున్నారు. . అయితే, ఏబీ వెంకటేశ్వరరావు సీనియర్ పోలీస్ అధికారి. ఆయన నిజాయితీగా పనిచేసే అధికారిగా ప్రజల మన్ననలు పొందిన అధికారి. సుదీర్ఘకాలం పోలీస్ శాఖలో అనుభవం కలిగిన ఏబీవీ పట్ల జగన్ మోహన్ రెడ్డి కక్షపూరితంగా వ్యవహరించి ఐదు సంవత్సరాలు ఖాకీ యూనిఫాంకు దూరం చేశారు. తనపై కుట్రలో అప్పటి డీజీపీ గౌతమ్ సవాంగ్ పాత్ర కూడా ఉందని గతంలో ఏబీవీ పలు సార్లు ప్రస్తావించారు. కచ్చితంగా ప్రభుత్వం మారుతుంది.. రోజులన్నీ ఇలానే ఉండవు.. తప్పుడు డాక్యుమెంట్లు, ఫ్రాబికేటెడ్ డాక్యూమెంట్లు తయారు చేసిన అధికారిని ఈ దేశంలో ఎక్కడున్నా సరే చొక్కా కాలర్ పట్టుకొని తీసుకొచ్చే బాధ్యత తాను తీసుకుంటానని ఏబీ వెంకటేశ్వరరావు అప్పట్లో సవాల్ చేశారు.

# ఏపీకి అంబులెన్సులు ఇచ్చిన 'సూద్ చారిటీ ఫౌండేషన్'





**అమరావతి, ఫిబ్రవరి 3 (వార్తాప్రభ) :** ఆరోగ్యం-సామాజిక సంక్షేమం విషయంలో సేవలు అందించే 'సూద్ చారిటీ ఫౌండేషన్'... రాష్ట్రంలో ప్రజారోగ్య సంరక్షణ కోసం నాలుగు అంబులెన్స్‌లను రాష్ట్ర ప్రభుత్వానికి అందించింది. ఈ మేరకు నటుడు, 'సూద్ ఛారిటీ ఫౌండేషన్' వ్యవస్థాపకుడు సోనూ సూద్ సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాద పూర్వకంగా కలిశారు. అత్యవసర సమయాల్లో రోగులను ఆస్పత్రికి తరలించేందుకు, సుదూర ప్రాంతాల్లో క్లిష్టమైన వైద్య సేవలు అందించేందుకు వీలుగా అంబులెన్సులు ఇచ్చిన సోనూ సూద్‌ను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. రాష్ట్రంలో మారుమూల ప్రాంతాలకు సైతం అత్యవసర వైద్య చికిత్సలు, అత్యాధునిక సౌకర్యాలతో వైద్యం అందేలా ఆరోగ్య సంరక్షణలో మౌలిక సదుపాయాలను కల్పించడానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ ఆశయంలో 'సూద్ ఛారిటీ ఫౌండేషన్' భాగస్వామి కావడంపై ముఖ్యమంత్రి కృతజతలు తెలిపారు. తాము అందించిన అంబులెన్సులతో ఆపదలో ఉన్నవారికి భరోసా లభిస్తుందని సోనూసూద్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఐక్యతే విజయ సూత్రం

- పరస్పర సహకారంతో విజయ శిఖరాలను అధిరోహించాలి
- సమయానుకూల నిర్ణయాలు.. సత్వర కార్యాచరణతో అద్భుత విజయాలు సాధ్యమవుతాయి
- దిగ్గజ క్రికెటర్, మోటివేషనల్ స్పీకర్ జాంటీ రోడ్స్
- స్ఫూర్తిదాయకంగా బీఎన్ఐ నెట్వర్కింగ్ కాంక్లేవ్ 3.0
- భారీ సంఖ్యలో హాజరైన వాణిజ్యవేత్తలు
- వ్యాపార విస్తరణ అవకాశాలపై రౌండ్ టేబుల్ సమావేశాలు




**విజయవాడ,ఫిబ్రవరి 3 (వార్తాప్రభ) :** ఐక్యతే విజయానికి మూలసూత్రమని, బృంద స్ఫూర్తితో కృషి చేయడం ద్వారా అద్భుత విజయాలను సాధించవచ్చని దిగ్గజ క్రికెటర్, ప్రఖ్యాత మోటివేషనల్ స్పీకర్ జాంటీ రోడ్స్ పేర్కొన్నారు. నగరంలోని ఎస్ఎస్ కన్వెన్షన్ నందు ఆదివారం జరిగిన బీఎన్ఐ నెట్వర్కింగ్ కాంక్లేవ్ 3.0లో ఆయన కీనోట్ ప్రసంగం చేశారు. క్రికెట్ ఆటలో అసాధారణ ఫీల్డింగ్ నైపుణ్యానికి చిరునామాగా ఖ్యాతి గడించిన జాంటీ రోడ్స్ ప్రసంగం.. బీఎన్ఐ సదస్సుకు హాజరైన వాణిజ్యవేత్తల్లో స్ఫూర్తి నింపింది. బీఎన్ఐ నెట్వర్కింగ్ కాంక్లేవ్ 3.0లో జాంటీ రోడ్స్ మాట్లాడుతూ.. క్రికెట్ మైదానంలో జట్టు సభ్యులందరూ సమన్వయంతో ఆడితే విజయం సాధించినట్లుగానే, వ్యాపార రంగంలోనూ పరస్పర సహకారంతో విజయ పథంలో దూసుకెళ్లవచ్చని అన్నారు. సమయానుకూల నిర్ణయాలు, సత్వర కార్యాచరణతో అద్భుత విజయాలు సాధ్యమవుతాయని చెప్పారు. మార్కెట్ సరళిని ఎప్పటికప్పుడు విశ్లేషించుకుంటూ, పరిస్థితులకు అనుగుణంగా ముందుకు సాగాలని సూచించారు. వాణిజ్యవేత్తల నడుమ అనుబంధాన్ని పెంపొందించి, సభ్యులందరి వ్యాపార వృద్ధికి మహత్తర వేదికగా బీఎన్ఐ నిలుస్తుందని అన్నారు. బీఎన్ఐ కాంక్లేవ్ ద్వారా ఏర్పరుచుకున్న అనుబంధాలను కొనసాగిస్తూ వ్యాపార రంగంలో పురోగమిస్తూ, దేశ ఆర్థికాభివృద్ధికి దోహదపడాలని జాంటీ రోడ్స్ పిలుపునిచ్చారు. బీఎన్ఐ విజయవాడ చాప్టర్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన నెట్వర్కింగ్ కాంక్లేవ్ 3.0లో 1500 మందికి పైగా ప్రముఖ వ్యాపారవేత్తలు పాల్గొన్నారు. వేర్వేరు అంశాలపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశాల్లో నూతన వ్యాపార అవకాశాలు, వాణిజ్య వ్యూహాలపై విశ్లేషణాత్మక చర్చలు జరిగాయి. వ్యాపారవేత్తల నడుమ అనుబంధం కొనసాగేలా అధునాతన సాంకేతిక వ్యవస్థను బీఎన్ఐ తీర్చిదిద్దిందని బీఎన్ఐ విజయవాడ చాప్టర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు జై దేశాయ్, విశాల్ దేశాయ్ తెలిపారు. బీఎన్ఐ నెట్వర్కింగ్ కాంక్లేవ్ 3.0 విజయవంతంగా నిర్వహించడం ద్వారా బీఎన్ఐ విజయవాడ చాప్టర్ ప్రతిష్ట మరింత ఇనుమడించిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఎన్ఐ నెట్వర్కింగ్ కాన్క్లేవ్ 3.0 చైర్మన్ మేఘన ఆచంట, మెంటార్ నండూరి త్రినాథ్, కన్వీనర్ పి. యువ కిషోర్, ట్రెజరర్ మద్దినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ అప్పుడలా...ఇపుడిలా...ఎంత తేడా?




**విజయవాడ,ఫిబ్రవరి 3 (వార్తాప్రభ) :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ లో ఈ కోణాన్ని పార్టీ నేతలు క్యాడర్ ఎపుడూ చూడలేదు అని అంటున్నారు. ఆయన ఎపుడూ దూకుడు రాజకీయమే చేస్తారు. ప్రతికూలతను ఆయన ఎదురీదుతూ ముందుకు సాగుతారు. ఆయన కోరి వాటిని తెచ్చుకుంటారా లేక సవాళ్ళను అందిపుచ్చుకోవడం ఆయన మార్క్ రాజకీయ అలవాటుగా ఉందా అని అంతా చర్చించుకునే పరి స్థితి ఒకనాడు ఉండేది.ఇదంతా ఎందుకు అంటే 2009లో తన తండ్రి ఉమ్మడి ఏపీలో దిగ్గజ నేత వైఎస్సార్ మరణించాక జగన్ కాంగ్రెస్ ని వీడి అతి పెద్ద కష్టాలలో పడ్డారని అంతా విశ్లేషించారు. మరొకరు ఎవరైనా కాంగ్రెస్ తో సఖ్యతగా ఉండి ముందుగా కేంద్ర మంత్రి... ము ఖ్యమంత్రి పదవులు మెల్లగా పొందే వారు అని అంటారు. కానీ జగన్ తన దూకుడు బాటనే ఎంచుకున్నారు. ఆయనను పదహారు నెలల పాటు జైలులో ఉంచినా కూడా ఆయన ఏ మాత్రం చింతించలేదు. పశ్చాత్తాపం కూడా పడలేదు. ఇక 2014లో అధికారం దాదాపుగా ఖాయం అని అంతా అనుకున్న వేళ దగ్గర దాకా వచ్చి పవర్ చేజారగా ఆయన ఎక్కడా నిరాశ చెందలేదు. ఆ రోజున ఫలితాలు అన్నీ టీడీపీకి అనుకూలంగా వస్తున్న వేళ జగన్ మీడియా ముందుకు డేరింగ్ గా వచ్చి దెబ్బ కొట్టారు తీసుకుంటాం, మా చాన్స్ వచ్చినపుడి తిరిగి ఇంకా బలంగా కొడతామని చాలా పాజిటివ్ గా చెప్పుకొచ్చారు. ఆ తీరుగానే ఆయన అసెంబ్లీకి హాజరయ్యారు. ప్రజా క్షేత్రంలో అయిదేళ్ళ పాటు పోరాడారు. అప్పటికి ఆయన రాజకీయ అనుభవం కేవలం అయిదేళ్ళ మాత్రమే. కానీ 2019లో అధికారం చేపట్టి ముఖ్యమంత్రిగా కూడా చేసి ఓడాక మాత్రం జగన్ లో ఆ తరహా దూకుడు రాజకీయం ఎక్కడా కనిపించడం లేదు అని విశ్లేషణలు ఉన్నాయి. పార్టీ ఓడి ఈ నెల 4 తో ఎనిమిది నెలలు నిండిపోతున్నాయి. జగన్ ఈ ఎనిమిది నెలల కాలంలో జనంలోకి వచ్చినది పెద్దగా లేదు అని అంటున్నారు. అంతే కాదు అసెంబ్లీకి వెళ్ళలేదు. మీడియాతో అపుడపుడు ఇంటరాక్ట్ కావడం తప్ప ఆయన పెద్దగా చేసింది ఏమీ లేదని అంటున్నారు. ఆయన ఎక్కువగా బెంగళూరు ప్యాలెస్ లో గడుపుతున్నారు అన్న ప్రచారం సాగింది. ఇక లండన్ లో అయితే ఆయన ఈసారి టూర్ లో ఎక్కువ సమయం గడి పారు అని అంటున్నారు. ఒక వైపు పార్టీకి పిల్లర్స్ గా ఉన్న నాయకులు అంతా వీడిపోతున్నారు. ఉన్న వారు డీ మోరలైజ్ అవుతున్నారు. వారికి ధైర్యం చెప్పి నైతికంగా భరోసా ఇవ్వాల్సిన వేళ జగన్ తన వంతు పాత్ర ను పూర్తి స్థాయిలో నిర్వహిస్తున్నారా అన్న చర్చ కూడా సాగుతోంది. పోయిన వారు పోనీయండి అన్న వైఖరితో అధినాయకత్వం ఉందా అన్న ప్రశ్నలు వస్తున్నాయి. ఎనిమిది నెలలలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను అమలు చేయలేదు, పాలన బాగా లేదు, ప్రజలలో వ్యతిరేకత పెరిగింది అని ఒక వైపు వైసీపీ నేతలు విమర్శిస్తున్నారు. కానీ విపక్ష పాత్రలో వైసీపీ కూడా పాస్ మార్కులను సాధించలేకపోతోంది అని అంటున్నారు. కూటమి ప్రభుత్వం మీద ఇపుడిపుడే ప్రజలు ఒక క్లారిటీకి వస్తున్నారు. ఈ నేపథ్యంలో మారుతున్న రాజకీయాన్ని అందిపుచ్చుకునేందుకు వైసీపీ నుంచి సరైన ప్రయత్నం జరుగుతోందా అన్న చర్చ కూడా ఉంది. వైసీపీ అంటేనే ఏక శిలా సదృశ్యంగా చెప్పాలని అంటున్నారు. జగన్ తోనే ఆ పార్టీ జగన్ తోనే అంతా అన్నట్లుగా ఉంటుంది. జగన్ జనంలోకి వస్తేనే క్యాడర్ కి అయినా లీడర్ కి అయినా ధైర్యం వస్తుంది అని అంటున్నారు. జగన్ ఈ విషయంలో ఎంత ఆలస్యం చేస్తే అంతలా పార్టీ ఇబ్బందులో పడుతుంది అని అంటున్నారు పార్టీ తరఫున ఆందోళనలు నిర్వహించడం వరకూ ఓకే కానీ వాటి వల్ల పెద్దగా మైలేజ్ రాదని అంటున్నారు. అదే జగన్ జనంలోకి వెళ్తే ఆ ఇంపాక్టు వేరేగా ఉంటుందని అంటున్నారు. ఇంతకీ జగన్ జనంలోకి వెళ్ళకపోవడానికి కారణాలు ఏమిటి అన్న దాని మీద కూడా చర్చ సాగుతోంది. ఆయన కూటమి ప్రభుత్వానికి మరింత కాలం సమయం ఇద్దామని చూస్తున్నారా అన్నది కూడా ఉంది. అంతే కాదు ఇది వ్యూహాత్మకంగా అని కూడా చర్చిస్తున్న వారూ ఉన్నారు. ఏది ఏమైనా జనవరి మూడవ వారం నుంచి జనంలో ఉంటాను అని చెప్పిన జగన్ లండన్ టూర్ వెళ్లి వచ్చిన స్తబ్దత గానే ఉన్నారు. ఫిబ్రవరిలో అయినా జనంలోకి వస్తారా అన్న చర్చ అయితే పార్టీలోపాలా.. బయటా.. సాగుతోంది. చూడాలి మరి ఏమి జరుగుతుందో

# పదో తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాల్సిందే

- ఏ ఒక్క విద్యార్థీ ఫెయిల్ కావడానికి వీల్లేదు
- ప్రతి విద్యార్థిపైనా ప్రత్యేకంగా దృష్టిసారించాలి
- సాంఘిక సంక్షేమ వసతి గృహాల అధికారులతో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**విజయవాడ, ఫిబ్రవరి 3 (వార్తాప్రభ) :** జిల్లాలో సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో ఉండి చదువుకుంటున్న పదో తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషిచేయాలని, ఏ ఒక్క విద్యార్థీ ఫెయిల్ కాకుండా ప్రతిఒక్కరిపైనా ప్రత్యేకంగా దృష్టిసారిం చాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సహాయ సాంఘిక సంక్షేమ, వసతి గృహ సంక్షేమ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సహాయ సాంఘిక సంక్షేమ, వసతి గృహ సంక్షేమ అధికారులు, ట్యూటర్లతో కలెక్టర్ లక్ష్మీశ సమావేశం నిర్వహించారు. మార్చి 17 నుంచి పదో తరగతి పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ప్రస్తుతం విద్యార్థుల అకడమిక్ సామర్థ్యం, పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణతకు తీసుకోవాల్సిన చర్యలు తదితరాలపై కలెక్టర్ మార్గనిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2023-24 విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో సాంఘిక సంక్షేమ వసతి గృహ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం 95.2 శాతంగా నమోదైందని, ఈ ఏడాది 100 శాతం నమోదుకు సమష్టిగా కృషిచేయాలని ఆదేశించారు. సబ్జెక్టు నిపుణులు, ట్యూటర్లతో ప్రత్యేక శిక్షణ ఇప్పించడం, విద్యార్థులు ఏ అంశాల్లో వెనుకబడి ఉన్నారో ఆయా అంశాలపై పట్టు సాధించేలా చూడాలన్నారు. ఎప్పటికప్పుడు అసెస్‌మెంట్ పరీక్షలు నిర్వహించి, విద్యార్థుల పురోగతిని విశ్లేషించాలన్నారు. విద్యార్థి జీవితంలో పదో తరగతి పరీక్షల ప్రాధాన్యం ఏంటనేదాన్ని తెలియజెప్పి.. మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించేలా ప్రోత్సహించాలని, ఇందుకు మోటివేషనల్ తరగతులను కొనసాగించాలని సూచించారు. ఉదయం, సాయంత్రం సమాయాల్లో ప్రత్యేక స్టడీ తరగతులు నిర్వహించాలని, సబ్జెక్టు పరంగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తూ ప్రోత్సహించాల న్నారు. విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించినప్పుడు వారి తల్లిదండ్రులకు ఎంత ఆనందం కలుగుతుందో అంతకంటే ఎక్కువ ఆనందం మనకు సొంతమవుతుందని, సామాజిక బాధ్యతగా విద్యార్థులను మంచి భవిష్యత్తు దిశగా అడుగులేయించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందని పేర్కొన్నారు. వసతి గృహాలను ఎప్పటికప్పుడు ఆకస్మికంగా తనిఖీ చేయనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, సాంఘిక సంక్షేమ శాఖ సూపరింటెండెంట్లు ఎన్.సునీత, ఎ.ఆంజనేయులు, సహాయ సాంఘిక సంక్షేమ, వసతి గృహ సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అనంతవరంలో వైభవంగా శివాలయ ప్రతిష్ట

● ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు





**మైలవరం,ఫిబ్రవరి 3 (వార్తాప్రభ) :** మండలంలోని పొందుగల గ్రామ శివారు అనంతవరం గ్రామంలో వేంచేసి యున్న శ్రీ పార్వతి దేవి సమేత శ్రీ అనంతేశ్వర స్వామి వారి దేవాలయ (శివాలయం) ప్రతిష్టాపన సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. వేదపండితుల శాస్త్రోక్త మంత్రోచ్చారణ ల నడుమ శివలింగం, ధ్వజస్తంభముల ను ప్రతిష్టించారు.ఈ కార్యక్రమంలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు, ద్వారకా తిరుమల దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్తల మండలి సభ్యులు, లయన్ ఎస్.వి నివృతరావు పాల్గొన్నారు.దేవతా మూర్తులను దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయ ప్రతిష్ట సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. శివాలయ ప్రతిష్ట మహోత్సవాన్ని కమిటీ సభ్యులు కనులపండువగా నిర్వహించా రు.భక్తి శ్రద్ధలతో పూజలు, హోమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమా లు విశేషంగా ఆకట్టుకున్నాయి.ఆలయ ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమానికి హాజరైన భక్తులకు ఆలయ కమిటీ అన్నదాన చేశారు.

# బాల్ బాడ్మింటన్ లో ఎల్ బి ఆర్ సి ఇ విద్యార్థుల విజయకేతనం



**మైలవరం,ఫిబ్రవరి 3 (వార్తాప్రభ) :** పిఏసిఇ ఇంజనీరింగ్ కాలేజ్ ఒంగోలు లో ఫిబ్రవరి 1, 2 తేదీలలో జరిగిన జేఎన్టీయూ కాకినాడ సెంట్రల్ జోన్ బాల్ బాడ్మింటన్ మెన్ అండ్ ఉమెన్ టోర్నమెంట్ 2024-25 లో స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు.పురుషుల విభాగంలో జరిగిన ఈ పోటీలలో రన్నర్స్ గా నిలిచారని కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. అప్పారావు తెలిపారు.కళాశాల నుంచి బాలుర విభాగంలో ముగ్గురు విద్యార్థు లు షేక్. ఖాజా మొనీద్దీన్ (4వ ఏడాది మెకానికల్),షేక్. జానీ భాష (3వ సంవత్సరం సిఎస్ఈ),బాలికల విభాగం లో పావని (మొదటి సంవత్సరం ఈఈ ఈ) లు ఈ నెల బెంగళూరు నార్త్ యూనివర్సిటీ లో జరగబోయే సౌత్ జోన్ అల్ ఇండియా బాల్ బాడ్మింటన్ టోర్నమెంట్ కి జెఎన్టియు బాల్ బాడ్మింటన్ టీం కి ఎంపిక అయ్యారని ప్రిన్సిపాల్ తెలియజేశారు.విజయం సాధించిన విద్యార్థులను వాళ్లకు శిక్షణ ఇచ్చిన స్థానిక చైతన్య స్కూల్ పి.ఇ.టీ సాయి ని ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగా ధిపతి డా.ఎన్ వి రాజ్ కుమార్ ని కళాశాల హానరరీ చైర్మన్ లకిరెడ్డి జయ ప్రకాష్ రెడ్డి, ప్రెసిడెంట్ జి.శ్రీనినివాసరెడ్డి, ప్రిన్సిపాల్ డా.కె అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ రెడ్డి, డీన్స్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

# ప్రశ్నించే గొంతు సుందర్

● మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ ● పట్టభద్రుల సమస్యలపై ప్రాధాన్యం

● కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ ● ఏడాదికి ఒకసారి మెగా జాబ్ మేళా



**కాకినాడ,ఫిబ్రవరి 3 (వార్తాప్రభ) :** ఉభయగోదావరి జిల్లాల పట్టబద్రుల స్వతంత్ర అభ్యర్థిగా జీవి సుందర్ పోటీ చేయనున్నారు. ఈ విషయాన్ని సుందర్ తండ్రి అమలాపురం మాజీ ఎంపీ జీవీ హర్ష కుమార్ సోమ వారం కాకినాడలో జరిగిన విలేక రుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా హర్ష కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత, గత ప్రభుత్వాలు ప్రజలను మోసం చేసే హామీలు ఇచ్చాయన్నారు. తాను తొలి నాటి నుంచి అన్యాయాన్ని ప్రశ్నించేతత్వం ఉండడంతో తన రెండవ కుమారుడు సుందర్ను పట్టబద్రుల స్థానానికి పోటీలో నిలిపానన్నారు. ప్రజలు, పట్టభద్రుల తరపున సమస్యలను సుందర్ మండలిలో తన వాణిని వినిపిస్తారని చెప్పారు. ఈ సందర్భంగా అభ్యర్థి జీవి సుందర్ మాట్లాడుతూ తన ముందు పని చేసిన వారి గురించి తెలుసుకున్నానని వారు ఉద్యోగ సమస్యలపైనే మాట్లాడారే తప్పా పట్టభద్రుల గురించి ప్రస్తావించలేదన్నారు. తాను సొంతంగా పట్టభద్రులకు ఉపయోగపడే మేనిఫెస్టోను తయారు చేసుకున్నానని విద్యా, ఉపాధి, హామీలపై దృష్టి సారిస్తానన్నారు. త్వరలోనే నామినేషన్ వేస్తారని సుందర్ చెప్పారు. ఇంతకుముందు సీఎంలు పనిచేసిన చంద్రబాబు, జగన్ ఇద్దరు నిరుద్యోగులను, పట్టభద్రులను మోసం చేశారన్నారు.తనను గెలిపించాలని సుందర్ అభ్యర్థించారు. అనంతరం మేనిఫెస్టో కాపీని విడుదల చేశారు. ఈ సమావేశంలో ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు తాళ్లూరు రాజు,నాయకులు బాలకృష్ణ,బొజ్జా ఐశ్వర్య,నేతల హరిబాబు,కాశీ లక్ష్మణ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యం...ఐక్యతే మన బలం

● ఎమ్మెల్సీ అభ్యర్థి 'పేరాబత్తుల'ను అఖండ మెజార్టీతో గెలిపిద్దాం

● పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై దిశా నిర్దేశం చేసిన మంత్రి సుభాష్



**రామచంద్రపురం,ఫిబ్రవరి 3 (వార్తాప్రభ) :** ఈ నెల 27న జరగనున్న ఉభయగోదావరి జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి పార్టీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను అఖండ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు గన్ని కృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం రామచంద్రపురంలోని లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో ఎమ్మెల్సీ ఎన్నికలపై జరిగిన అవగాహన సమావేశంలో ఇరువురు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. తొలుత ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు గన్ని కృష్ణ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా తీసుకుని కూటమి పార్టీ బలపరిచిన అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి కూటమి ఐక్యతను మరోసారి సాటి చెప్పాలని పిలుపునిచ్చారు. రామచంద్రపురం నియోజకవం-గ్ం భిన్న పరిస్థితులను కలిగి ఉందని,మంత్రి వాసంశెట్టి సుభాష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించిన రీతిగా ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ ను కూడా గెలిపించాలని కోరారు. ప్రతి గ్రాడ్యుయేట్ ఓటర్ దగ్గర కెళ్ళి కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ కూటమి అభ్యర్థికి ఓటు వేసేలా కృషి చేయాలన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ చదువుకున్న విద్యావంతులంతా కూటమి పక్షాన ఉన్నారని,గత సార్వత్రిక ఎన్నికల్లో విద్యావంతులే కూటమి ప్రభుత్వ పక్షాన నిలబడి విజయం అందించారన్నారు. ఏ ఎన్నిక వచ్చినా గెలిచినప్పుడే సుస్థిర పాలన ఉంటుందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని ఇబ్బందులను అధిగమించి సుపరిపాలన దిశగా ముందుకు సాగుతున్నామన్నారు. రామచంద్రపురం నియోజవర్గంలో సుమారుగా 9780 మంది పట్టభద్రులు ఓటు హక్కు నమోదు చేసుకున్నారని, వీరిలో సుమారు 2500 మంది ఉద్యోగాల నిమిత్తం ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్నారన్నారు. వీరందరిని సమన్వయపరుస్తూ ప్రతి ఓటరు ఓటుహక్కు వినియోగించేలా ఫోన్ ద్వారా, నేరుగా కలిసి కృషి చేస్తున్నామన్నారు. ఈ నెల 5వ తేదీ వరకు ఓటు నమోదు చేసుకునే అవకాశం ఉన్నందున మరిన్ని ఓట్ల నమోదుకు కృషి చేయాలని కోరారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పింఛన్లు పంపిణీ, ఏడు మాసాల కాలంలో రాష్ట్రానికి సుమారు రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని,వీటి ద్వారా 5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి కుంటుపడిందని, స్వర్ణాంధ్ర సృష్టికర్త,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,విద్యాశాఖ మంత్రి లోకేష్ ల కృషితో రాష్ట్రం పురోభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందన్నారు. ఈ ఎన్నికలు కూటమి ఐక్యతకు నిదర్శనంగా నిలిపేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఈ అవగాహన కార్యక్రమానికి టిడిపి పట్టణ అధ్యక్షులు కడియాల రాఘవన్ అధ్యక్షత వహించగా, ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు,కూటమి నాయకులు,మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం నియోజవర్గంలోని కూటమి నాయకులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతో రాష్ట్రం కచ్చితంగా అభివృద్ధి చెందుతుంది..

● రాష్ట్ర కాపునాడు మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వాలిశెట్టి హైమావతి





**మచిలీపట్నం,ఫిబ్రవరి 3 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఆ పార్టీకే అంకితమై పని చేసిన వారు ఎందరో ఉన్నారు. ఆ పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా చిత్తశుద్ధితో పనిచేస్తూ పదవులు ఆశించకుండా ఉన్నవారు ఉన్నారు. అందులో ముఖ్యంగా మహిళలు కూడా ఉన్నారు. 2024 లో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని వయస్సును కూడా లెక్కచేయకుండా అహర్హం కష్టపడిన వారిలో వాలిశెట్టి హైమావతి ఒకరు. 63 సంవత్సరాలలో కూడా అలుపెరగక ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీని గెలిపించండి... రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయగల శక్తి, యుక్తి ఉండి ప్రజలను సంతోష పెట్టగల పార్టీ తెలుగుదేశంమేనని నినదీస్తూ ప్రచారం చేసిన వ్యక్తి వాలిశెట్టి హైమావతి. ఆమె జీవన ప్రయాణంలో ఒక్కటే ఆశించారు. 'అన్యాయంపై తిరుగుబాటు అందుకోసం ఉద్యమాలు చెయ్యి' అన్న నినాదంతో ఉండేవారు. 1982లో ఎన్టీ రామారావు తన ప్రచారంలో తాను అధికారంలోకి వస్తే నష్టాల్లో ఉన్న కార్పొరేషన్లను మూసేస్తానని చెప్పేవారు. అందుకు హైమావతి విభేదించి కార్మికులకు నష్టం కలిగించే చర్యలు ఎన్టీ రామారావు చేయకూడదని తలంచి కొందరి సహకారంతో చేనేత జౌళి శాఖను మూసి వేయవద్దని ఆంధ్రప్రదేశ్ చేనేత జౌళి శాఖ తెలుగు నాడు కార్మిక సంఘం స్థాపించి అందులో ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. కార్పొరేషన్లను మూసి వేయవద్దని అందువల్ల వేలాది కార్మికులు నష్టపోతారని స్వయంగా ఎన్టీ రామారావును కలిసి వినతి పత్రం అందించారు. ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేషన్లను మూసివేయనని వాటిని పటిష్ట పరచడానికి నిధులు కేటాయించి ఆదుకుంటానని ప్రకటించారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తారన్న నమ్మకంతో వాలిశెట్టి హైమావతి ఆనాడు ఎన్టీఆర్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆనాడు ఎన్టీఆర్ ను పదవిచ్చుతుని చేయడానికి జరిగిన సంఘటనలో మనస్థాపం చెంది చంద్రబాబు నాయుడుతో విభేదించారు. ఎన్టీఆర్కు మద్దతు తెలిపి ఉద్యమం చేపట్టగా అరెస్టు చేసి కేసు పెట్టారు. అయితే ఆ తర్వాత లక్ష్మీపార్వతి వల్ల తెలుగుదేశం పార్టీ నాశనం అవుతుందని అందుకు గల కారణాలను కూడా క్షుణ్ణంగా అర్థం చేసుకుని చంద్రబాబు నాయుడుకు మద్దతు ప్రకటించి ఆనాటి నుండి ఇప్పటివరకు తెలుగుదేశం పార్టీ వల్లనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి జరుగుతుందన్న బలమైన నమ్మకం నిశ్చయంతో ఎన్నికల్లో చంద్రబాబుకు మద్దతుగా గెలుపు కోసం ప్రచారం చేశారు. చంద్రబాబు నాయుడుని అరెస్టు చేసి జైలులో పెట్టినప్పుడు శాసనసభ్యులు కొడాలి వెంకటేశ్వరరావు (గుడివాడ) మహిళల పట్ల అనుచితంగా మాట్లాడినప్పుడు నిరసనగా ఉద్యమంలో చేరి అరెస్టు అయ్యారు. కేంద్ర ప్రభుత్వం అండర్ టేకింగ్ ముద్ర అగ్రికల్చరల్ అండ్ మల్టీ స్టేట్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ కు ఏపీ తెలంగాణ రాష్ట్రాలకు డైరెక్టర్గా 2016 నుండి 2018 వరకు పని చేశారు వాలిశెట్టి హైమావతి. సొసైటీలను బలోపేతం చేయాలని ఇందుకు కేంద్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేస్తూ 2017లో ఢిల్లీ నుండి వాదనగర్కు 900 కిలోమీటర్లు ఐదుగురితో కలిసి పాదయాత్ర చేశారు. ఇప్పుడు హైమావతి కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం ఆర్గనైజింగ్ సెక్రటరీగా పనిచేస్తున్నారు. ఈ సంవత్సరం జనవరి 26న తన గురువు అందరికీ ఆప్తులైన తక్కెళ్ళ రామ్మోహన్రావు ఆశీస్సులతో అఖిలభారత కాపునాడు అధ్యక్షుడు గాళ్ళా సుబ్రహ్మణ్యం, రాష్ట్ర అధ్యక్షులు అర్జ రామకృష్ణులు వాలిశెట్టి హైమావతిని రాష్ట్ర కాపునాడు మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా నియమించి నియామక పత్రం అందజేశారు. మచిలీపట్నంలో నివాసం ఉంటున్న హైమావతి ఈ సందర్భంగా మాట్లాడుతూ అసంఘటితంగా ఉన్న కాపు కులస్తులందరిని చేరదీసి వారికి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని ఆమె అన్నారు. కూటమి ప్రభుత్వం అందరితోపాటు కాపు కులస్తులకు కూడా న్యాయం జరుగుతుందన్న నమ్మకం తనకు ఉందని ఆమె చెప్పారు. తాను చనిపోయేంతవరకు తెలుగుదేశం పార్టీలోనే ఉంటానని వాలిశెట్టి హైమావతి స్పష్టం చేశారు

# పోస్టల్ ఏటీఎం కార్డ్స్ కొరత..

● సరఫరా లేక అవస్థ పడుతున్న పింఛనుదారులు.



**కాకినాడ,ఫిబ్రవరి 3 (వార్తాప్రభ) :** పోస్టల్ ఏటీఎం కార్డులు కొరత వలన పింఛను దారులు, పోస్టల్ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆల్ ఇండియా పోస్టల్,ఆర్ ఎమ్ ఎస్ అసోసియేషన్ కాకినాడ డివిజనల్ కార్యదర్శి,రిటైర్డ్ పోస్టు మాస్టర్ డా.తురగా సూర్యారావు అన్నారు. తక్షణం సరఫరా చేయాలని అన్నారు. పోస్టల్ శాఖ ఏటీఎం సరఫరాపై శ్రద్ధ వహించక పోవడం శోచనీయమన్నారు. అసోసియేషన్ సెంట్రల్ హెడ్ క్వార్టర్ ప్రెసిడెంట్ కామ్రేడ్ కె.రాఘవేంద్రన్ ఈసమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఏటిఎం కార్డ్స్ సరఫరా చేయగలదని ఆశాభావం వ్యక్తం చేశారు.

# అమ్మ వారి కళ్యాణ తాలంబ్రాలను ముత్తైదువులతో కలిసి కలిపిన భక్తులు..



**పెనుగంచిప్రోలు,ఫిబ్రవరి 3 (వార్తాప్రభ) :** ఫిబ్రవరి నెలల్లో 11 తేదీ రాత్రి శ్రీ తిరుపతమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవ మునకు కళ్యాణ తలం బ్రాలను అవసరమైన వడ్లను గోటితో వలిసి ఆ బియ్యం ను పెనుగంచిప్రోలు మరియు పరిసర ప్రాంతాలలో ని భక్తులు తలంబ్రాలను కలుపుటకు దేవాలయ కళ్యాణ మండపము నందు ముత్తైదువలచే తలంబ్రాలు కలుపు కార్యక్రమము సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట శాసనసభ్యుల సతీమణి అమ్మాజీ మరియు మాజీ సర్పంచ్ చింతల, శ్రీలక్ష్మి,మాజీ చైర్మన్ గింజుపల్లి, చలమయ్య సతీమణి, గింజుపల్లి,అరుణ, దేవాలయ చైర్మన్ శ్రీ జంగాల శ్రీనివాసరావు, మాదాల, వనజ, నల్లపునేని, జ్యోతి, సూర్యకుమారి,కల్లూరి,శ్రీ వాణి, ఆలయ సూపరడెంట్ సునీత,ట్రస్ట్ బోర్డ్ సభ్యులు పాల్గొని అక్షింతలు కలుపు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు

# ఎమ్మెల్సీ పదవిని బీసీలకు కేటాయించాలి..

**కైకలూరు,ఫిబ్రవరి 3 (వార్తాప్రభ) :** కైకలూరు మాజీ శాసన సభ్యుడు జయ మంగళ వెంకటరమణ రాజీనామా ద్వారా ఖాళీ అయిన ఏం.ఎల్. సి.స్థానాన్ని బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు గళం విప్పుతున్నాయి. గతంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, యాదవ ప్రముఖుడు బచ్చుల అర్జునుడు ఈ పదవిలో కొనసాగారు. ఆయన అకాల మరణం తరువాత అప్పటివరకు తెలుగుదేశంలో ఉన్న జయ మంగళ వెంకటరమణ ను వైసీపీ లో చేర్చుకుని ఏం.ఎల్. సి. స్థానాన్ని కేటాయించారు. ఆయన ఆ పదవికి రాజీనామా చేయటంతో ఇప్పుడు ఆ స్థానాన్ని భర్తీ చేయటానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో బీసీ సంఘాలు బీసీలకే ఏం.ఎల్. సి. ని కేటాయించాలని కోరుతున్నాయి. గత శాసనసభ ఎన్నికల్లో కూటమి వైపు బీసీ లు మొగ్గు చూపటంతో కూటమి అనూహ్య విజయం సాధించిన విషయం మర్చిపోకూడదని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ అని రుజువు చేసుకోవాలంటే ఈ స్థానాన్ని ఉమ్మడి కృష్ణ జిల్లా లోని బి. సి. కే కేటాయించాల్సిన అవసరం ఉందంటున్నారు. ఈ అంశం పై బహిరంగంగా సమావేశాలు ఏర్పాటు చేసి, తెలుగుదేశం పార్టీ అధి నాయకత్వానికి,కూటమి నాయకులకు విజ్ఞప్తి చేయటానికి స్థానిక బి. సి.నాయకులు సన్నాహాలు చేస్తున్నారు.





ప్రకాశం జిల్లా రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు పిన్నిక మధుసూదన్ రావు యాదవ్ అమరావతి జేఏసీ ప్రకాశం జిల్లా చైర్మన్ గా ఒంగోలు లో ఎన్నుకోబడిన సందర్భంగా మార్కాపురం డివిజన్ యాదవ నాయకులు, ఆత్మీయులు వారికి అభినందనలు తెలుపుతున్న చిత్రం

-మార్కాపురం,ఫిబ్రవరి 3 (వార్తాప్రభ) :

# చిత్తడి నేలలు రక్షిద్దాం - చింత లేకుండా జీవిద్దాం

● ఘనంగా ప్రపంచ చిత్తడి నేల దినోత్సవం

● ఎమ్. శ్రీనివాస్ వినీల్, జిల్లా సైన్స్ అధికారి



**కాకినాడ,ఫిబ్రవరి 3 (వార్తాప్రభ) :** చిత్తడి నేలలను రక్షిస్తే చింత లేకుండా జీవించవచ్చు అని జిల్లా సైన్స్ అధికారి ఎమ్.శ్రీనివాస్ వినీల్ పిలుపునిచ్చారు. జగన్నాథపురం బి.ఆర్. మున్సిపల్ బాలికోన్నత పాఠశాలలో ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్ర లేఖనం,క్విజ్ పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 179 మంది విద్యార్థులు పాల్గొని ప్రతిభను ప్రదర్శించారు.ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ అటవి శాఖ,ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ అధ్యర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వి.ఎస్.ఎన్ మూర్తి మాట్లాడుతూ 1971లో జరిగిన ప్రపంచ దేశాల రాంసర్ ఒప్పందం ప్రకారం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 2వ తారీఖున ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం జరుపుకుంటారన్నారు. కార్యక్రమనకి ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా సైన్స్ అధికారి ఎమ్ శ్రీనివాస్ వినీల్ మాట్లాడుతూ చిత్తడి నేలలు జీవ వైవిధ్యం, పర్యావరణాన్ని కాపాడడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ఎన్నో జీవరాసులకు, మొక్కలకు చిత్తడి నేలలు ఆవాసంగా ఉంటూ పర్యావరణ పరిరక్షణకు తోడ్పడతాయని న్నారు. ఫారెస్టు రెంజర్ ఎస్.ఎస్.ఆర్.వర ప్రసాద్ మాట్లడుతు నీటి-వనరులకు, మంచినీటికి మూలాలుగా ఉన్న చిత్తడి నేలలు భూమి ఉపరితలం నుంచి వ్యర్ధాలను వడపోస్తాయన్నారు. బాలవేదిక కన్వీనర్ నోరి బలరామకృష్ణ మాట్లాడుతూ మడ అడవుల వలన తుఫానుల నుండి సముద్ర తీర ప్రాంతాలకు రక్షణ ఉంటుంది అన్నారు. ఫారెస్టు సెక్షన్ అధికారి సింగం వీరభద్రరావు మాట్లాడుతూ చిత్తడి నేలల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.అందరూ కాపాడుకోవాలని కోరారు.ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం జిల్లా సమన్వయ కర్త ఎల్. శ్రీహర్ష, నేషనల్ గ్రీన్ కోర్ ప్రాంతీయ సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు,డి. జయశ్రీ, కె.వి.కె. మహేశ్వరరావు, పి.సంధ్యారాణి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులుగా బి.మురళీ

● కార్యదర్శిగా పజ్జూరు వీరబాబు



పి.వీరబాబు (కార్యదర్శి)

**జి.కొండూరు,ఫిబ్రవరి 3 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండల గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం నూతన అధ్యక్షుడిగా వెల్లటూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి బి.మురళీ, కార్యదర్శిగా పినపాక గ్రామ పంచాయతీ కార్యదర్శి పజ్జూరు వీరబాబు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల విస్తరణ అధికారి (ఈఓపిఆర్ అండ్ ఆర్ డి)కె.శ్రీనివాసరావు అధ్యక్షతన ఫిబ్రవరి 3వ తేదీ సోమవారం జి.కొండూరు మండల గ్రామ పంచాయతీ కార్యదర్శులు (గ్రేడ్1నుంచి గ్రేడ్ 6వరకు)సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయ్యింది. అధ్యక్ష, కార్యదర్శులతో పాటు సంఘం ఉపాధ్యక్షుడిగా యమ్.శ్రీనివాసరావు (కందులపాడు), సహాయ కార్యదర్శిగా కె. శిరీష (జి.కొండూరు),కోశాధికారిగా జి. జి.శ్యామ్ సుందర్ లు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు.వీరితో పాటు మండల గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం నూతన కార్యవర్గ సభ్యులుగా ఐ. శివచంద్ర కుమార్ (వెలగలేరు డిజిటల్ అసిస్టెంట్),యం.సాయి దీపక్ రెడ్డి (కుంటముక్కల డిజిటల్ అసిస్టెంట్),కె. మణికంఠ (గంగినేనిపాలెం డి.వి),ఎం. ఝాన్సీ రాణి (చెర్వు మాధవరం, గ్రేడ్ -1కార్యదర్శి), సిహెచ్.శ్రీనివాసరావు (కోడూరు,గ్రేడ్ -2 కార్యదర్శి),మహమ్మద్ ఆజాద్(కోడూరు,డిఎ ),కె. గణేష్ (గ్రేడ్ -5 సెక్రటరీ),డి.వివేకానంద(గ్రేడ్ -5 సెక్రటరీ, దుగ్గిరాలపాడు), ఎ.వి.రాధిక (గ్రేడ్ -5 సెక్రటరీ, చిన నందిగామ), ఆర్. దుర్గారావు (గ్రేడ్ 5 సెక్రటరీ. వెంకటాపురం),కె.గిరిచంద్ (డిజిటల్ అసిస్టెంట్, జి.కొండూరు), డి.వి.హరి కుమార్(డిజిటల్ అసిస్టెంట్,హెచ్. ముత్యాలంపాడు),కె. భవ్య (డిజిటల్ అసిస్టెంట్, చెవుటూరు), షేక్ సమీర్ సాహెబ్(డిజిటల్ అసిస్టెంట్, గడ్డమణుగు), ఎస్. సింధూర (డిజిటల్ అసిస్టెంట్, వెంకటాపురం),వి. శివ పార్వతి (డిజిటల్ అసిస్టెంట్, కట్టుబడి పాలెం),హరికృష్ణ (గ్రామపంచాయతీ కార్యదర్శి సున్నంపాడు)ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సంఘం నూతన కార్యవర్గాన్ని, కార్యవర్గ సభ్యులను మండల విస్తరణ అధికారి కె.శ్రీనివాసరావు , మైలవరం యూనిట్ ఎన్ జి వో ల ఉపాధ్యక్షులు, జి.కొండూరు గ్రామ పంచాయతీ గ్రేడ్ -1 సెక్రటరీ ఏటుకూరి బసవలింగేశ్వరరావు అభినందించారు.

# బెజవాడ నవ్య కి నివాళ్లులు అర్పించిన వైసీపీ నేత తన్నీరు



**పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 3 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం, సుబ్బాయిగూడెం గ్రామానికి చెందిన బెజవాడ ఏడుకొండలు కుమార్తె బెజవాడ నవ్య అనారోగ్య కారణంగా సోమవారం మరణించారు.విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి భౌతికాయాన్ని సందర్శించి పూలమాలవేసి జగ్గయ్యపేట నియోజకవర్గ వై సీపీ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంపీపీ సంఘాల అధ్యక్షులు మార్కపుడి గాంధీ, గ్రామ సర్పంచి పాపినేని వెంకటేశ్వర్లు, తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం డైరెక్టర్ బెజవాడ శీను, పట్టణ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి - గొట్టిపాళ్ళ సురేష్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర వైసిపి ఎస్ సి సెల్ కార్యదర్శి కన్నమాల శామ్యూల్, తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులను అధికారులతో కలిసి పర్యవేక్షించిన కార్పొరేటర్ హమీద్ పటేల్



– శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 3 (వార్తాప్రభ):కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ వార్డు కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన ప్రజా పాలన పథకాలలో భాగంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు కేంద్రాన్ని కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్,స్థానిక నాయకులు,జీహెచ్ఎంసీ అధికారులతో కలసి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ హమీద్ పటేల్ మాట్లాడుతూ,గతంలో ప్రజా పాలనా పథకాలు కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో కొంతమంది పేర్లు ఆన్లైన్ లో రాలేదని ప్రజలు తమ దృష్టికి తీసుకోని రావటం జరిగిందని, కాబట్టి మరొక సారి దరఖాస్తుల స్వీకారణ చేయటానికి కేంద్రాన్ని ఏర్పాటు చేయటం జరిగిందని తెలియజేశారు.ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో తమ పేరు రాలేని వారు ఈ యొక్క ప్రజా పాలన దరఖాస్తును నింపి ఏర్పాటు చేసిన కేంద్రాలలో ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా జీహెచ్ఎంసీ ఏఎంసీ శ్రావణ్ కుమార్,టాక్స్ ఇన్స్పెక్టర్ ఉపేందర్,సీఓ పద్మ,ఆర్పి రూప రెడ్డి,రఫియా బేగం,సీనియర్ నాయకులు నరసింహ సాగర్, సంజు,గణపతి ,వీరేజ్,సాబెరా బేగం, తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 7న జరగబోయే లక్షడప్పులు.. వేల గొంతులు'కార్యక్రమం విజయవంతం చేయండి

**మిట్టపల్లి సురేందర్ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరించిన, ఎమ్మార్పీఎస్, ఎం ఈ ఎఫ్ సంఘాల నాయకులు**



తొర్రూర్ ఫిబ్రవరి 03 (వార్తా ప్రభ):ఏబిసిడి వర్గీకరణకై మాదిగలు మాదిగ ఉపకులాలు చేసిన పోరాటపాటిమాకు, ఆగస్టు 1 2024 సుప్రీంకోర్టు,ఎస్సీ వర్గీకరణ అమలు చేసే అధికారం రాష్ట్రాలకు ఉందని వెలువరించిన తీర్పును వెంటనే అమలు చేయాలని కోరుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఈ నెల 7 న హైదరాబాదులో జరిగే 'లక్ష డప్పులు.. వేల గొంతులు' మాదిగల భారీ ప్రదర్శనకు మాదిగలు మాదిగ ఉప కులాలు తరలిరావాలని సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్ మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ సమీపంలో ఉన్న అమరవీరుల స్థూపం వద్ద గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సురేందర్ మాదిగ మాట్లాడుతూ.. ఫిబ్రవరి 7 నాడు జరిగే లక్ష డప్పులు.. వేల గొంతులు మహా ప్రదర్శనను తొర్రూర్ మండలం నుంచి వేలాదిగా డప్పులతో బయల్దేరి విజయవంతం చెయ్యాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పుతో మాదిగల ఆకాంక్ష ఫలించిందని భావించామని, అయితే కొందరు స్వార్థపరులు బహిరంగంగా వ్యతిరేకించడం సరైనది కాదన్నారు. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించే దుష్టశక్తుల గుండెల్లో మాదిగ డప్పుల మోతలతో ఉక్కిరిబిక్కిరి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పాటమ్మ రాంబాబు, ఎం ఈ ఎఫ్ రాష్ట్ర నాయకులు, సోమారపు ఐలయ్య మాదిగ, దళిత రత్న గుండాల నరసయ్య, మాదిగ తొర్రూర్ , మాజీ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య మాదిగ, మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ మాదిగ తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, వేల్పుల రమేష్ మాదిగ బచ్చలి వెంకన్న వేల్పుల వెంకన్న మాదిగ ఎం వి ఎఫ్ సీనియర్ నాయకులు రాయిశెట్టి ఉపేందర్ మాదిగ, వెంకన్న మాదిగ, వెల్తూరి పూర్ణచందర్ మాది మల్లేష్ మాదిగ, ధర్మారపు నాగయ్య మాదిగతదితరులు పాల్గొన్నారు.

## జనహృదయురాలకు జన్మదిన వేడుకలు

తొర్రూర్ ఫిబ్రవరి 3 (వార్తా ప్రభ)తొర్రూర్ డివిజన్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి 28వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఈ వేడుకలలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం లో ఎన్నో ఏళ్ల నుండి అభివృద్ధికి నోచుకోని సమయంలో పాలకుర్తి నియోజకవర్గం లో అడుగుపెట్టి చిన్న వయసులోనే ఎమ్మెల్యేగా గెలుపొంది పలు సంక్షేమ కార్యక్రమాలను సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అన్ని వర్గాల ప్రజలకు అందే విధంగా కృషి చేస్తున్నారన్నారు. అదేవిధంగా పాలకుర్తి నియోజకవర్గం ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సేవలు ప్రశంసనీయమన్నారు. ఇలాంటి యంగ్ అండ్ డైనమిక్ ఎమ్మెల్యే ఈ ప్రాంతంలో ఉండడం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న పుణ్యం అన్నారు. భవిష్యత్తులో మరెన్నో జన్మ దిన వేడుకలు జరుపుకొని పాలకుర్తి ప్రజల కు నిరంతరం ఆమె సేవలు అందిస్తూ ఈ ప్రాంత ప్రజల మన్ననలు పొందాలని ఆమె ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమండ్ల తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్ టౌన్ పార్టీ అధ్యక్షులు సోమరాజశేఖర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు గంజి విజయపాల్ రెడ్డి దేవేందర్ రెడ్డి ప్రసాద్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పెదగాని సోమయ్య ముఖ్య నాయకులు అభిమానులు మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## "రాజన్న" హయాంలో కొండపై వెలుస్తున్న "అంజన్న"!!

- 108 అడుగుల ఆంజనేయ స్వామి నియోజకవర్గానికి రక్ష
- 8 కోట్ల నిధులతో దాసాంజనేయ స్వామి విగ్రహం నిర్మాణం
- ఇక రామగుండం పర్యాటక, పుణ్యక్షేత్రంగా ఫరిడవిల్లుతుంది
- రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్





పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 3 (వార్తాప్రభ ప్రతినిధి)"రాజన్న" హయాంలో కొండపై వెలుస్తున్న "అంజన్న"ను చూసి ప్రతి ఒక్కరు పరవశించి పోవాల్సిందే. చిన్న, పెద్ద, కుల, మత , జాతి తేడా లేకుండా సెల్ఫీలు, ఫోటోలకు ఫోజులు ఇవ్వాల్సిందే. ఇదంతా మరికొద్ది రోజులలోనే పూర్తి కానున్నది. వివరాల్లోనికి వెళితే.... రామగుండం "బి" పవర్ హౌస్ గడ్డ కొండపైన స్వయంభుగా వెలసిన 1800 సంవత్సరాల క్రితం నాటి ఆంజనేయ స్వామి విగ్రహం ప్రతీకగా దేవాలయం నిర్మిస్తున్నారు. అంతేకాకుండా సుమారు 8 కోట్ల రూపాయల నిధులతో ఆ కొండపైన 108 అడుగుల దాసాంజనేయ స్వామి విగ్రహాన్ని నిర్మిస్తున్నారు. ఈ మేరకు సోమవారం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తన సతీమణి మనాలి ఠాకూర్ తో కలిసి ఆ ప్రాంగణంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. విగ్రహ నిర్మాణం కోసం శంకుస్థాపన, భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ..... 108 అడుగుల ఆంజనేయ స్వామి నియోజకవర్గానికి రక్షగా నిలుస్తారని సంతోషం వ్యక్తం చేశారు. ఇక రామగుండం పర్యాటక, పుణ్యక్షేత్రంగా ఫరిడవిల్లుతుంది అని ఈ గొప్ప పుణ్య కార్యానికి తాను భాగస్వామిని కావడం, తన చేతులు మీదుగా నిర్మాణ పనులు ప్రారంభం కావడం పూర్వజన్మ సుకృతం అని తెలిపారు.

## అంబేద్కర్ భవన్ పై దృుష్టి పెట్టండి

**కలెక్టర్ ను కోరిన ప్రజాసంఘాల నాయకులు**



భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 3 (వార్తప్రభ) కొత్తగూడెం, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డంగా మారిన అంబేద్కర్ భవనాన్ని రక్షించాలని ప్రజా సంఘాల నాయకులు విన్నవించారు. భద్రాద్రి జిల్లా కేంద్రం కొత్తగూడెం ఉన్నటువంటి అంబేద్కర్ భవన్ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని రక్షణ, పర్యవేక్షణ లేక శిధిలావస్థకు చేరుకుంటుందని ప్రజాసంఘాల చేతిలో ఉన్నప్పుడు ఎంతో అభివృద్ధి చెందిన అంబేద్కర్ భవన్ ప్రభుత్వం చేతిలోకి పోయిన తర్వాత ఎవరి పర్యవేక్షణ లేక అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని అటుగా వెళ్లే ప్రజలకు మరియు హాస్టల్ విద్యార్థునులకు, ఇబ్బందిగా మారిందని వారన్నారు. రాత్రిపూట తాళం పగలగొట్టి మందు బాటిళ్లు కాల్చిన సిగరెట్లు అలాగే కండోమ్ ప్యాకెట్లు కూడా ఉండడం చాలా విచారకరమని వాటికి సంబంధించిన ఫోటోలను కూడా కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. కావున కలెక్టర్ వెంటనే స్పందించి ప్రజాసంఘాలతో ఒక అభివృద్ధి కమిటీ వేసి జాయింట్ బ్యాంక్ అకౌంట్ ద్వారా లావాదేవీలు జరిగేలా చూడాలని ప్రజలకు ఉపయోగపడేలా ఇంకా అభివృద్ధి పరచాలని ప్రజల తరపున డిమాండ్ చేస్తున్నామ్మన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు తాండ్ర వెంకటేశ్వర్లు, మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు చదలవాడ సూరి, మాదిగ జేఏసీ నాయకులు మోదుగు జోగారావు తదితరులు పాల్గొన్నారు.

## .దీర్ఘకాలిక నగర సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు

**కార్పొరేటర్లతో, అధికారులతో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మేయర్ విస్తృత పర్యటనలు**



శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 3 (వార్తాప్రభ):నగర సమస్యల పై ప్రత్యేక దృష్టి సారించినట్లు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు.నగరంలో పలు వార్డులో సమస్యలు తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కారం చేయుటకు జోనల్ లోని ఆయా విభాగాల ఉన్నతాధికారులతో పాటు సంబంధిత కార్పొరేటర్ లతో కలిసి శానిటేషన్,స్టార్మ్ వాటర్ డ్రైనేజీ,కాలనీలలో దీర్ఘకాలిక సమస్యల పై దృష్టి సారించి అవసరమైన మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.ఇప్పటికీ వరకు సుమారు 15 వార్డులలో పర్యటించి, వివిధ సమస్యలతో పాటు దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరిగిందన్నారు.ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం జిహెచ్ఎంసికి ఆర్థిక ఇబ్బందులు లేకుండా నిధులు మంజూరు చేస్తున్న నేపథ్యంలో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.సోమవారం హఫీజ్ పేట్ లోని పలు కాలనీలలో మేయర్ పర్యటించి శానిటేషన్,కుక్కల బెడద నివారణకు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.అనంతరం మేయర్ ఆర్టీసీ కాలనీలో శానిటేషన్, కుక్కల బెడద నివారణకు చర్యలు తీసుకోవాలని,రోడ్డు వెడల్పు,స్టామ్ వాటర్ డ్రైనేజీ, పార్కు అభివృద్ధికి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నలగండ్ల చెరువులో సి అండ్ వేస్ట్ తొలగింపుకు చర్యలు తీసుకోవాలన్నారు.చెరువు అభివృద్ధికి సి ఎస్ ఆర్ పద్ధతిలో చేస్తున్న నేపథ్యంలో రాంకీ వాళ్ళు వ్యర్థాలను తీసుకొని పోవడం లేదని అందుకు వెంటనే రాంకీ ప్రతినిధులతో మాట్లాడి వ్యర్థాల తొలగింపుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.నవోదయ కాలనీ సివరేజ్ వాటర్,సెంట్రల్ యూనివర్సిటీ నుండి వరద నివారణకు చేపట్టే పనులను మేయర్ పరిశీలించారు.మేయర్ వెంట కార్పొరేటర్ పూజిత,జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి,సి ఈ భాస్కర్ రెడ్డి,జోనల్ ఎస్ ఈ శంకర్ నాయక్,డిసి ముకుందా రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## వైభవపేతంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల దివ్య తిరు కళ్యాణ మహోత్సవం.

**పాల్గొన్న శాసనసభ్యులు గాంధీ, కార్పొరేటర్లు నార్నె శ్రీనివాస్ రావు, ఉప్పలపాటి శ్రీకాంత్ తదితర ప్రముఖులు**





శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 3 (వార్తాప్రభ):హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్డు లోని సెవెన్ హిల్స్ కాలనీ లో గల శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల వింశ:(20వ) వార్షిక బ్రహ్మోత్సవం సందర్భంగా శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల దివ్య తిరుకళ్యాణ మహోత్సవం కార్యక్రమం సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు,ఉప్పలపాటి శ్రీకాంత్,దేవాలయం ఈఓ సత్యనారాయణ మరియు భక్తులతో కలిసి స్వామి వారి సమర్పించి ప్రత్యేక పూజలు చేసిన పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కల్యాణం సందర్భంగా పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలను అందచేయడం చాలా సంతోషంగా ఉంది అని వెంకటేశ్వర స్వామి వారి కృపా కటాక్షాలతో ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండలని,స్వామి వారి కృపా ప్రజలందరి పై ఉంటుంది అని పీఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,రాజు,పోతుల రాజేందర్,హరి,పద్మ,సాంబ శివ రెడ్డి,అప్పిరెడ్డి,కిరణ్ కుమార్, కడియాల శివ,సుజాత, మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహా కుంభమేళా, అయోధ్యకు బయలుదేరి వెళ్లిన జగద్గిరిగుట్ట సగర సంఘం ప్రతినిధులు...



కూకట్ పల్లి, ఫిబ్రవరి2(వార్తప్రభ):జగద్గిరిగుట్ట సగర ఉప్పర సంఘం ప్రతినిధుల బృందం అయోధ్యలోని భవ్య శ్రీ రామ మందిర దర్శనంతో పాటు మహా కుంభమేళా కార్యక్రమానికి పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్లారు.జగద్గిరిగుట్ట సగర సంగం కార్యాలయం నుండి సాయంత్రం ఐదు గంటలకు బస్సు బయలుదేరి వెళ్లింది. మహా కుంభమేళతో పాటు అయోధ్యలోని భవ్య శ్రీ రామ మందిర దర్శనం, ప్రయాగ్రాజ్, గయా,బుద్ధగయ, వారణాసి, నైమిశరణ్యం, చిత్రకూట్ తదితర పుణ్యక్షేత్రాలను దర్శించుకుని ఈనెల10 వ తేదీన హైదరాబాద్కు చేరుకోనున్నట్లు సగర సంగం ప్రతినిధులు తెలియజేశారు. మహా కుంభమేళాకు బయలుదేరిన వారిలో జగద్గిరిగుట్ట సాగర సంగం స్టీరింగ్ కమిటీ చైర్మన్ కె.పి.రాంసాగర్, వైస్ చైర్మన్ మోడల రాములు సాగర్, స్టీరింగ్ కమిటీ సభ్యులు ఆస్కానీ శ్రీనివాస్ సాగర్, (కన్మనూరు) దేశెట్టి గోపాల్ సాగర్, గౌరవ సలహాదారులు ఆస్కానీ కొండయ్య సాగర్, సగర సంగం నాయకులు గౌని ఆంజనేయులు సాగర్, మోడల బాలరాజు సాగర్, ఎం వెంకటరమణాసాగర్, కే శేఖర్ సాగర్, వి ప్రభాకర్ సాగర్,ఎస్ విష్ణు సాగర్, పి బీముడు సాగర్, ఎం అనిల్ సాగర్, జి శ్రీనివాస్ సాగర్, గౌని సంజమ్మ, ఏ. తిరుపతమ్మ సాగర్, ఏ. లక్ష్మీసాగర్, డి బి సమ్మసాగర్, మోడల రాధా సాగర్ తదితరులు తరలి వెళ్లారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## విద్యుత్ స్తంభాలకు ప్రకటనల బోర్డులు సీసీ కెమెరాలు.



భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 3 (వార్తప్రభ) చుంచుపల్లి, మండల ంలోని విద్యానగర్ గ్రామ పంచాయతీ లో ఓ ప్రైవేటు వ్యక్తి తనకు సంబంధించిన వ్యాపార ప్రకటనల బోర్డులను ,సీసీ కెమెరా ల,ను కొన్ని ఏళ్లుగా విద్యుత్ స్తంభాలకు అమర్చి సొంత వ్యాపార ప్రయోజనాలు పొందుతు న్నాడు. అనునిత్యం సంచరించే విద్యుత్ అధికారులు, ఉద్యోగులు ,ఈ బోర్డులను చూసినను పట్టీ పట్టనట్లుగా వ్యవహరిస్తూ ఆ వ్యక్తికి వత్తాసు పలుకుతూ ఉండడం ఆశ్చర్యకరం. ఇప్పటికైనా ఈ ప్రైవేటు బోర్డుల ఏర్పాటుపై సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కాలనీవాసుల అనుకుంటున్నారు

## ఎస్ఆర్ డి జీ ప్రైమ్ స్కూల్ లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

- పూజ కార్యక్రమాలు చిన్నారులకు అక్షరాభ్యాసాలు
- ప్రత్యేక పూజలు చేసిన జోనల్ ఇంచార్జ్ సతీష్



భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 3 (వార్తప్రభ) కొత్తగూడెం పట్టణంలో గల ఎస్ఆర్ డిజి ప్రైమ్ స్కూల్ నందు వసంత పంచమి సందర్భంగా చదువుల తల్లి సరస్వతి దేవికి జోనల్ ఇంచార్జ్ సతీష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు .ఈ సందర్భంగా పలువురు చిన్నారులకు అక్షరాభ్యాసాలు నిర్వహించి వారి చేత ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం జోనల్ ఇన్చార్జి సతీష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా వసంత పంచమి సందర్భంగా పలువురు చిన్నారులకు పాఠశాల ప్రాంగణంలో పూజా కార్యక్రమాలు చేయించి అక్షరాభ్యాసాలు చేయించి వారికి స్వీట్స్ పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ , పాఠశాల టీచింగ్ .నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు

## నూతన బట్టల షాపు ప్రారంభోత్సవంలో పాల్గొన్న.. నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

**-ముప్పు శ్రీనివాసరెడ్డి, దమ్మాయి గూడ అధ్యక్షులు -ముప్పరామారావు**



కీసర, దమ్మాయిగూడ, ఫిబ్రవరి, 03:(వార్తా ప్రభ) దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని బండ్లగూడ మెయిన్ రోడ్డు వద్ద నూతన బట్టల షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నాగారం, దమ్మాయిగూడ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, మరియు ముప్పారామారావు ఈ కార్యక్రమంలో సత్యనారాయణ యాదవ్,సుదర్శన్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న రూహాని కూచిపూడి అకాడమీ చిన్నారులు

**చిన్నారులను ఆశీర్వదించిన దైవజ్ఞ శర్మ.**




కూకట్ పల్లి,ఫిబ్రవరి2(వార్తప్రభ):తెలుగు వారి సంస్కృతిలో కూచిపూడి నృత్యానికి అత్యంత ప్రజాదరణ ఉందని, అంతరించిపోతున్న ఈ నృత్యకళను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి తెలుగువారిపై ఉందని ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞ శర్మ అన్నారు. నగరంలోని బిర్లా భాస్కర్ ఆడిటోరియంలో మేరా భారత్ మహాన్, నాలుగవ సీజన్ లో భాగంగా హైదర్ నగర్ డివిజన్ ఆదిత్య నగర్ లోని రుహని కూచిపూడి డ్యాన్స్ అకాడమీ నిర్వాహకులు నేరెళ్ల కల్పన ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుహాని కూచిపూడి నృత్య అకాడమీ లోని చిన్నారులందరు తమ అద్భుతమైన నృత్య ప్రదర్శన ప్రదర్శించారని కొనియాడారు. చిన్నారులు చేసిన నాట్య ప్రదర్శన ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిందనడంలో సందేహం లేదన్నారు. చిన్న వయసులోనే ఆ చిన్నారులు చేసిన ప్రదర్శన ఆకట్టుకోవడంతో పాటు కూచిపూడి నృత్యాన్ని భావితరాలకు అందించడానికి తమ వంతు కృషి చేయాలనే సంకల్పం కలుగుతుందనడంలో సందేహమే లేదన్నారు. చిన్న వయసులోనే అద్భుతమైన ప్రతిభ కనబరిచిన చిన్నారులను ఆయన ఆశీర్వదించారు. తెలుగు కళలను భావితరాలకు అందించడానికి కృషి చేస్తున్న చిన్నారుల తల్లిదండ్రులను ఆయన అభినందించారు. ఈ కూచిపూడి నృత్య ప్రదర్శనలో బిందు మాధవి భావన, నీలా, లిఖిత, రిధి అనే చిన్నారులు తమ కూచిపూడి నృత్య ప్రదర్శనను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో నిర్వాకులు సిరాజ్ తదితరులు పాల్గొన్నారు

# ఎడిటోరియల్

## తెలుగు రాష్ట్రాలకు నిరాశ.. సాధారణ కేటాయింపులతో మమ

కేంద్ర బడ్జెట్ లో తెలుగు రాష్ట్రాలకు పెద్దగా ఒరిగిందేమీ లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. తెలుగువారి కోడలైన ఆర్థిక మంత్రి సీతారామన్.. తన బడ్జెట్ ప్రసంగంలో తెలుగు కవితా పితామహుడు గురజాడను గుర్తు చేస్తూ 'దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనషులోయ్' అని ప్రస్తుతించినా రెండు తెలుగు రాష్ట్రాలకు ప్రత్యేకంగా ఒరిగిందేమీ లేదన్న ఆవేదనే ఎక్కువగా వ్యక్తమవుతోంది. ముఖ్యంగా ఈ బడ్జెటులో ఏపీకి ప్రత్యేక ఆర్థిక సాయం ప్రకటిస్తారని అంతా ఆశించారు. ప్రధాని మోదీ 3.0 ప్రభుత్వం కొనసాగే విషయంలో కీలక పాత్ర పోషిస్తున్న టీడీపీకి బడ్జెట్ పై పైకి చెప్పలేక.. లోపల మింగలేక అన్న పరిస్థితిని ఎదుర్కొంటోందని అంటున్నారు. ఎన్డీఏ భాగస్వామిగా ఉన్నందున బడ్జెట్ ను ప్రశంసిస్తున్నారని, కానీ ఈ బడ్జెట్ వల్ల ఏపీకి ప్రత్యేకంగా ఒనగూరేదేమీ లేదన్న విమర్శే ఎక్కువగా వినిపిస్తోంది. అదేవిధంగా తెలంగాణకు కూడా ప్రభుత్వం మొండి చేయే చూపింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఒక చోట బీజేపీ భాగస్వామిగా ఉన్న ప్రభుత్వం ఉన్నా ఎప్పటిలానే వివక్షే ఎదురైందని అంటున్నారు. ఇక తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటంతో ఆ రాష్ట్రానికి ప్రత్యేక కేటాయింపులేవీ ఇవ్వలేదన్న విమర్శ వినిపిస్తోంది. ముఖ్యంగా ఏపీలో విజయవాడ, విశాఖ మెట్రో ఏర్పాటుకు కేంద్రం ప్యాకేజీ ప్రకటిస్తుందని అంతా ఆశించారు. అదేవిధంగా తెలంగాణలో మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రైల్ ప్రాజెక్టు వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులకు ఆర్థిక సాయం ప్రకటిస్తారని ఎదురుచూశారు. కానీ, బడ్జెట్ లో వీటి ప్రస్తావనే వినిపించలేదు. తన బడ్జెట్ ప్రసంగంలో పదేపదే బిహార్ రాష్ట్రం పేరు ప్రస్తావించిన కేంద్ర ఆర్థిక మంత్రి రెండు తెలుగు రాష్ట్రాల పేరును ఒక్కసారి కూడా ప్రస్తావించకపోవడం గమనార్హం. బిహార్ ఎన్నికలను పరిగణలోకి తీసుకుని ఆ రాష్ట్రానికి ఎక్కువ ప్రాజెక్టులు కట్టబెట్టారు. తమది వెనుకబడిన రాష్ట్రమని ప్రత్యేక హోదా ఇవ్వాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కోరారు. అయితే ప్రత్యేక హోదా ఇవ్వడం సాధ్యంకాదని గతంలో ప్రకటించిన ప్రభుత్వం.. ఈ బడ్జెట్ లో సంపూర్ణ న్యాయం చేసేలా కేటాయింపులు జరిపిందని అంటున్నారు. చంద్రబాబు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ప్రాజెక్టుల్లో రాజధాని అమరావతి నిర్మాణం ఒకటి. గత బడ్జెట్ లో అమరావతి కోసం రూ.15 వేల కోట్లు అప్పు ఇప్పిస్తామని చెప్పిన కేంద్రం.. ఈ బడ్జెట్ లో ప్రత్యేకంగా ఎలాంటి నిధులు ఇవ్వలేదన్న ఆందోళన వ్యక్తమవుతోంది. అదేవిధంగా పోలవరం నిర్మాణానికి గతంలో కేటాయించిన నిధులనే ఈ బడ్జెట్ లోనూ కేటాయించారు తప్ప ప్రత్యేకంగా ఎలాంటి సాయం చేయలేదంటున్నారు. ఇక రెండు తెలుగు రాష్ట్రాలకు ప్రత్యేకించి ఎలాంటి ప్రయోజనం కల్పించలేదు. దేశవ్యాప్తంగా అమలయ్యే పథకాలే రెండు రాష్ట్రాలకు వర్తిస్తాయి. మొత్తానికి తెలుగువారి కోడలు ప్రవేశపెట్టిన బడ్జెట్ పై విపక్షాలు పెదవి విరుస్తున్నాయి.

## ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన పార్టీ నాయకులు తిరుపతి అనుష సురేష్



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రముఖ రాజకీయ నాయకుడు ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను సోమవారం తిరుపతి అనుష సురేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికల ప్రస్తావనతో పాటు తాజా రాజకీయ పరిణామాలు, అభివృద్ధి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆలపాటి రాజేంద్రప్రసాద్, తిరుపతి అనుష దంపతులతో సమకాలీన రాజకీయ పరిస్థితుల గురించి చర్చించారు. అలాగే, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో నాయకత్వ వ్యూహాలు, పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం వంటి అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమం అనంతరం తిరుపతి అనుష దంపతులు ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం




**జగ్గయ్యపేట ఫిబ్రవరి 3 (వార్తప్రభ)**గెంటెల వెంకట జోగయ్య జిల్లా పరిషత్ హైస్కూల్, జగ్గయ్యపేట పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం. 1974-75 ఎస్ఎస్సి చదివిన విద్యార్థిని, విద్యార్థుల అర్ధ శతాబ్ది వేడుకలు 9.2.2025 ఉక్కు కళావేదిక లో నిర్వహించడం జరుగుతుందని. 200 మంది కుటుంబ సభ్యులతో నిర్వహణ జరుగుతుంది అని 74-75 ఎస్ఎస్సి చదివిన వారు ఇంకా ఎవరైనా ఉంటే హాజరు కాగలరని నిర్వాహకులు వీరవల్లి శ్రీనివాసరావు,మొరిశెట్టి రంగారావు, పసుపుల పుల్లారావు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తున్నారు.

## మహా ఘనుడు గురువు

విజ్ఞాన నిధి గురువు
ప్రవహించు నది గురువు
నీతి విలువలు నేర్పి
చూపు చక్కని తెరువు
ఉదయించే భానుడు
పున్నమి నాటిచంద్రుడు
సభ్య సమాజంలో
బహు గౌరవనీయుడు
దిద్దుతాడు బ్రతుకును
తలరాతలు వ్రాయును
కనిపించే దేవుడు
పంచు మంచి భవితను
మేలి భవితకు పునాది
వేయు వారు గురువులు
జీవితాన ఉగాది
చేయువారు గురువులు
నిలపాలి గుండెలో
కొలవాలి జగతిలో
ఇల భయభక్తులతో



ఉండాలి గురువులతో
చేయాలి వందనము
చూపాలి గౌరవము
గురువు కంటే మిన్న
లేరన్నది సత్యము

**గద్వాల సోమన్న**
9966414580

# 25వ కృష్ణా రివర్ క్రాస్ స్విమ్మింగ్ కాంపిటీషన్స్ దుర్గా ఘాట్ నుండి రివర్ సదరన్ సైడ్ లోటస్ పాండ్ వరకు

### ఉల్లాసంగా ఉత్సాహంగా కృష్ణా నదిని ఈదేసిన చిన్నారులు, మహిళలు, వృద్ధులు,



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రకాశం బ్యారేజీ రిజర్వాయర్ లో ఆదివారం ఉదయం 1.5 కిలోమీటర్ల ఈత పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలలో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి 600 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. పోటీలను తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు గద్దె రామ్మోహన్ రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ పోటీలు 10-15 సంవత్సరాలు, 16-20, 21-30, 31-40, 41-50, 51-60, 60 సంవత్సరాలు పైబడిన వారితో ఇలా ఏడు విభాగాల్లో నిర్వహించబడ్డాయి. ఈత పోటీలలో పురుషులుతో పాటు మహిళా పోటీదారులు కూడా అన్ని విభాగాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు గద్దె రామ్మోహనరావు మాట్లాడుతూ 10 సంవత్సరాల వయస్సు వారి నుండి 80 సంవత్సరములు పైబడిన వారు కూడా పాల్గొనటము వారీ ఆత్మవిశ్వాసము ను తెలియజేస్తున్నాయని , ఇంత పెద్ద క్రీడా కార్యక్రమము అన్ని రకములుగా ప్రత్యేకమైన సౌకర్యములతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా డిసాస్టర్ మానేజ్మెంట్ వారి సహకారముతో ఈతగాళ్ల రక్షణ కోసము , స్పీడు బోట్లు , ముప్పై నాటు పడవలపై రెస్క్యూ ఎక్విప్మెంట్ తో , ప్రతి పడవలో సీనియర్ స్విమ్మర్స్ ను ఏర్పాటుచేసిన ఆక్వా డెవిల్స్ వారిని అభినందించారు. ఈ పోటీల ప్రత్యేకతగా ఎలక్ట్రానిక్ చిప్ ద్వారా టైమింగ్ నమోదు చేశారు. పోటీల అనంతరం ఈతగాళ్ళకు వచ్చిన ప్రతి ఒక్కరికి అల్పాహారమును ఆక్వాడెవిల్స్ ప్రాంగణములో ఏర్పాటుచేశారు. విజేతలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన అమరావతి ఫెస్టివల్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ కొమ్మినేని పట్టాభి రామయ్య, బీజేపీ రాష్ట్ర నాయకులు పాతూరి నాగభూషణం చేతులమీదుగా బహుమతులు అందజేశారు.

**పురుషుల విభాగంలో** 10-15 సంవత్సరాలు: 1. యశస్వి 2. రిషికేశ్ వర్మ సాగి 3. షణ్ముఖ రాఘవ,16-20 సంవత్సరాలు విభాగంలో 1. సాయి నిహార్ 2. రుత్విక్ 3. కింగ్ జార్జ్,
21-30 సంవత్సరాల విభాగంలో 1. పీవీ సత్యనారాయణ 2. ఎల్ పి సి డి ఆర్ సౌరత్తోర్ 3. గౌతమ్ కె ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు గెల్చుకొన్నారు.అలాగే 31-40 సంవత్సరాల విభాగంలో 1. తులసి చైతన్య 2. నాగార్జున రెడ్డి, 41-50 సంవత్సరాల విభాగంలో 1. ప్రదీప్ కుమార్ 2. శివ గణేష్ 3. శ్రీనివాస రెడ్డి,51-60 సంవత్సరాల విభాగంలో 1. బి. ప్రకాష్ రావు 2. తులసి నాగరాజు 3. జొన్నలగడ్డ రామకృష్ణ,60 సంవత్సరాలు పైబడిన వారు: 1. కులశేఖర్ 2.మోహనరావు 3. కాట్రగడ్డ అజయ్ లు ప్రథమ, ద్వితీయ, తృతీయ,బహుమతులుపొందారు.

**మహిళా విభాగంలో** 10-15 సంవత్సరాల 1. వెన్నశ్రీ 2. రమ్యశ్రీ 3. నిషా అగర్వాల్, 16-20 సంవత్సరాల విభాగంలో 1. కర్ణిక గుప్తా 2. శాంతి 3. రామలక్ష్మి, 21-30 సంవత్సరాల విభాగంలో 1. మానస 2. ప్రమోదోత్తమ 3. కీర్తన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. 31-40 సంవత్సరాల విభాగంలో 1. కిరణ్ మౌనిక 2. డింపుల్ కృష్ణ 3. శకుంతలా దేవి, 41-50 సంవత్సరాల విభాగంలో 1. సునీత 2. శృతి ప్రసాద్ 3. లక్ష్మీ సౌజన్య, 51-60 సంవత్సరాల విభాగంలో1. ఇంద్రాణి 2. పద్మప్రియ 3. సిహెచ్ రజిని లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందారు. 60 సంవత్సరాలు పైబడిన వారిలో 1. పద్మప్రియ 2. సూర్యకాంతం 3. విజయశ్రీ గుప్తా..లు వరుసగా ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు సొంతం చేసుకున్నారని న్యాయ నిర్ణేతలు ప్రకటించారు. ఈకార్యక్రమములో కన్వీనర్ డాక్టర్ దాసరి యుగంధర్, ప్రెసిడెంట్ వెలగపూడి వెంకటేశ్వరరావు, సెక్రటరీ మందపాటి నరసరాజు, వైస్ ప్రెసిడెంట్ లింగపిల్లి రామకృష్ణ మరియు ఈవెంట్ కన్వీనర్ డాక్టర్ దాసరి యుగంధర్ పోటీల విజేతలకు అతిథుల ద్వారా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం ఆక్వాడేవీల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రాంగణంలో బహుమతుల ప్రధానోత్సవం జరిగింది. విజేతలకు 50గ్రా , 30గ్రా , 20గ్రా ల వెండి నాణెములు , సర్టిఫికెట్లు అందజేశారు. పోటీలలో పాల్గొన్న స్విమ్మర్స్ అందరికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు మరియు పార్టిసిపేషన్ మెడల్స్ ను అందజేశారు. ఈకార్యక్రమంలో ఉమామహేశ్వర్ రెడ్డి, పులిపాటి శ్రీనివాసు, యార్లగడ్డ రమేష్, వి.సురేష్ కుమార్, మిలటరి సాంబశివరావు, ఉడుముల వెంకటరెడ్డి, ఓడిపిన రామచంద్ర రావు, యర్రంశెట్టి శ్రీనివాసరావు, కర్రీ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజలకి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని అధికారులను విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. సోమవారం ఉదయం తన పర్యటనలో భాగంగా బెంజ్ సర్కిల్, రామలింగేశ్వర నగర్, నేతాజీ బ్రిడ్జ్, ప్రాంతాలన్ని పర్యటించే క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అధికారులందరూ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ వర్షాలు పడిన రోడ్ల పైన వర్షపు నీరు చేరకుండా ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని, నగరంలో ఎక్కడాను అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పొంగకుండా ఎప్పటికప్పుడు ఫీల్డ్ విజిట్స్ చేస్తూ పరిశీలిస్తూ, సమస్యలను పరిష్కరించాలని, త్రాగునీటి లీకేజీలను అరికట్టాలని, కల్వెర్టను రిపేరు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ఆరోగ్య సిబ్బంది ఎప్పటికప్పుడు చెత్త సేకరణ సమయానికి చేసుకుంటూ, పరిస్థితి నిర్మాణంలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని అన్నారు. రామలింగేశ్వర్ నగర్ లోని ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ పరిశీలించి ఆ ట్యాంక్ నుండి మంచినీరు త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అందుకు అనుగుణంగా రిపేర్లు సత్వరమే నిర్వహించాలని అన్నారు. రామలింగేశ్వర నగర్ లోని ఎస్ టి పి పరిశీలించి అమృత్ పథకం 2.0 ద్వారా జరుగుతున్న పనులను సత్వరమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తదుపరి నీతాజీ బ్రిడ్జ్ వద్ద గల అన్న క్యాంటీన్ పరిశీలించి, అన్న క్యాంటీన్ నిర్వహణ సక్రమంగా జరగాలని, పరిశుభ్రమైన వాతావరణం, నెలకొల్పాలని, వాడుకనీరు మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు నిర్వహణ చేసుకుంటూ అధికారులు పర్యవేక్షిస్తుండాలని కమిషనర్ ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపర్డెంట్ ఇంజనీర్లు పి.సత్యనారాయణ, పి సత్యకుమారి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వెంకటేశ్వర్ రెడ్డి, సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

# బి సి ల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి క్షీరభిషేకం



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ జిల్లా ఆరెకటిక సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. బీసీల పక్షపాతి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఎన్టీఆర్ జిల్లా ఆరెకటిక సంఘం అధ్యక్షులు సూర్య కళ్యాణం ఉమామహేశ్వరరావు తెలిపారు, ఆదివారం బీసెంట్ రోడ్ లోని ఆరెకటిక సంఘ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమాన్ని ఆరెకటిక సంఘ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగిందని అన్నారు, బీసీలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ కు 896 కోట్లు రూపాయలు బీసీ నిధికి మంజూరు చేయడంతో బీసీలందరూ కి ఆనందానికి అవధులు లేవని ఈ సందర్భంగా ఆయన తెలిపారు, బీసీ రక్షణ చట్టాన్ని కూడా తీసుకొచ్చిన నాయకులు ఎవరైనా ఉన్నారంటే అది ఒక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే సాధ్యమైందని తెలిపారు, యువగళం సారధి నారా లోకేష్ పాదయాత్రలో బీసీలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా పాటిస్తున్నటువంటి హామీలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన వారిలో ఆరెకటిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు చంద్రశేఖర రావు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డబ్బికార్ విష్ణువర్ధన్ రావు, వైస్ ప్రెసిడెంట్ అరవింద్ , సెక్రటరీ విజయ్,కోశాధికారి భక్తవత్సలం మరియు కమిటీ సభ్యులు నరేష్ , శ్రీనివాస్, రాజేష్ , చిత్రపటానికి పాలాభిషేకం చేసిన వారిలో ఉన్నారు.

# విద్యార్థులతో లీడర్ షిప్ డే ప్రతిజ్ఞ



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అంతర్జాతీయ విద్యార్థుల నాయకత్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని శాసనసభ్యులు సుజనా చౌదరి ఆదేశాలతో సుజనా ఫౌండేషన్, ఆధ్వర్యంలో సోమవారం పశ్చిమ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మరియు జియన్ఆర్ ఎమ్ సి పాఠశాలలోని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆఫీస్ షేక్ అహ్మద్, జి యన్ ఆర్ ఏమ్ సి పాఠశాల ప్రిన్సిపల్ రవికుమార్, సుజనా ఫౌండేషన్ ఆపరేషన్స్ హెడ్ వీరమాచనేని కిరణ్ ప్రతిజ్ఞ చేయించారు. నేను నాకోసం ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని పట్టుదలతో దానిని సాధిస్తానని, అవకాశాలను సృష్టించుకుని విఫలతల నుండి నేర్చుకొని నా జీవితంలో విజయం సాధిస్తానని, సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకుంటానని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పైలా సురేష్ పాల్గొన్నారు.

# రైతు బజారా ? ధగా బజరా?



**జగ్గయ్యపేట ఫిబ్రవరి 3 (వార్తప్రభ)** పట్టణం లోని రైతుబజారు వినియోగదారులను నిలువునా దోచుకుంటూ రైతు బజార్ లేక దగా బజారా అన్నట్లు ఉందని పలువురు ప్రజలు విమర్శిస్తున్నారు. రైతులు ఉండాల్సిన రైతు బజార్లో రైతులు ఎవరూ లేరని. దళారులు సిండికేట్ గా ఏర్పడి ప్రజలను నిలువుగా దోచుకుంటున్నారని పలువురు ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. రైతు బజార్ కి వచ్చిన వినియోగదారుడికి చిల్లర లేదంటూ ఆయన కాడికి కూరగాయలు అంటగట్టేస్తున్నారు. రైతు బజార్ లో ఉన్న వ్యాపారస్తులు ఎలక్ట్రానిక్ కాటాల డిస్ప్లే వినియోగదారుడికి కనిపించేలా పెట్టాల్సి ఉంది. కానీ ఏ వ్యాపారస్తుడు ఈ నియమాన్ని పాటించడం లేదు. పట్టణంలోని ఎస్ఎస్సీ ఎదురుగా ఉన్న కోటి కూరగాయల మార్కెట్లో కేజీ టమాట 7 రూపాయలు ఉండగా. రైతు బజార్లో ఐదు రూపాయలు అదనంతో 12 రూపాయలు అయింది. క్యాబేజీ కోటి మార్కెట్లో కంటే రైతు బజార్లో తొమ్మిది రూపాయలు అదనం ఇలా చూసుకుంటూ పోతే కోటి మార్కెట్లో కంటే రైతు బజార్లో పచ్చిమిర్చి ఆరు రూపాయలు, దొండకాయ నాలుగు రూపాయలు, బంగాళదుంప 8 రూపాయలు, ఉల్లిపాయలు ఐదు రూపాయలు, క్యారెట్, బీట్రూట్, ఎనిమిది రూపాయలు చొప్పున , పండుమిర్చి పది రూపాయలు, అల్లం ఎనిమిది రూపాయలు, వెల్లుల్లి ఏకంగా 90 రూపాయలకు అదనం గా ప్రజలకు విక్రయిస్తున్నారు. అంతేకాకుండా రైతు మార్కెట్ రేట్ కంటే కేజీకి రెండు రూపాయల నుండి ఆరు రూపాయల తగ్గింపు ఇస్తామని కోటి బహిరంగా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నాడు. వాస్తవానికి ప్రజలకు రైతుబజార్ లోనే తక్కువ రేటుకు కూరగాయలు విక్రయించాల్సి ఉంది. బయట మార్కెట్ కు రైతు మార్కెట్ కు ఉన్న తేడా ఉన్న సొమ్ము ఎవరు జేబుల్లోకి వెళ్తుందో లోగుట్టు పెరుమాళ్ళకెరుక. దీనిపై అధికారులు నాయకులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది.

# తక్కువ సమయంలో కేసులను చేధించడంలో కీలకంగా వ్యవహరించిన క్రైమ్ సిబ్బంది

### సిబ్బందిని నగదు రివార్డ్ లతో అభినందించిన నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పోలీసు కమిషనరేట్ పరిధిలో ఈ మధ్య కాలంలో ఎన్.టి.ఆర్.జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన పలు దొంగతనం కేసులలో తక్కువ సమయంలో నేరస్తులను పట్టుకోవడంతో పాటు చోరీ సొత్తును రికవరీ చేయడంలో కీలక పాత్ర పోషించి,విధి నిర్వహణలో విశేష ప్రతిభ కనపరిచిన 10 మంది క్రైమ్ పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి సోమవారం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు అభినందించారు. వారిని ప్రత్యేకంగా అభినందించి నగదు రివార్డ్ లను అందించారు.నగదు రివార్డ్ లను పొందిన క్రైమ్ ఇన్వెస్టిగేషన్ టీం వారి వివరాలు: బి.వి.స్వామి - అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ బి వి స్వామి, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ సి హెచ్ సత్యనారాయణ, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ కృష్ణ మూర్తి, హెడ్ కానిస్టేబుల్ ఎమ్ ప్రకాష్ రావు, హెడ్ కానిస్టేబుల్ జే నాగరాజు,హెడ్ కానిస్టేబుల్ వి రవి కుమార్ కానిస్టేబుల్ జీ సురేష్, కానిస్టేబుల్ వి వి రమణ,కానిస్టేబుల్ షేక్ షబ్బీర్ మహిళా కానిస్టేబుల్ జీ శిరీష, లని సి పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ తోపాటు క్రైమ్ డి.సి.పి. తిరుమలేశ్వర రెడ్డి , క్రైమ్ ఎ.డి.సి.పి. ఎం.రాజారావు, సి.సి.ఎస్.ఇన్స్పెక్టర్ ఎం.రాం కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# విజ్ఞాన్ హై స్కూల్ లో వసంత పంచమి వేడుకలు



**జగ్గయ్యపేట ఫిబ్రవరి 3 (వార్తప్రభ)** వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని విజ్ఞాన్ స్కూల్ లో సోమవారంస్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి సరస్వతీ దేవికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా రాబోయే విద్యా సంవత్సరానికి నూతనంగా అడ్మిషన్ పొందిన విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించి చిన్నారులను దీవించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులందరికీ సరస్వతీ అమ్మవారి ప్రసన్నత ఉండాలని, విద్య , వినయం కలిగి తల్లిదండ్రులకు , చదువుతున్న పాఠశాలకు పేరు ప్రఖ్యాతులు వచ్చేలా కష్టపడి చదవాలని విద్యార్థులను దీవించారు . ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి గురుధామ్ వ్యవస్థాపకులు గెంటేల వెంకటరమణ చే విద్యార్థులకు కరపత్రాల ద్వారా పంపిణీ చేయబడిన ప్రార్ధన ను విద్యార్థులచే చదివించి సరస్వతి దేవి అనుగ్రహం తమకు మెండుగా ఉండాలని ప్రార్ధన చేయించారు .

## 13 న కోదండ రామ స్వామి విగ్రహ ప్రతిష్ఠ

### పదివేల మందికి అన్నసమారాధన



**పెనమలూరు ఫిబ్రవరి 3 (వార్త ప్రభ పతినిధి )**పెనమలూరు మండలం పోరంకిలో 100 సవంత్సరాలు చరిత్ర కలిగిన కోదండరామ స్వామి ఆలయం ప్రతిష్ఠ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. 13 వ తేదీన జరుగుతున్నా ఆలయం మహోత్సవం కార్యక్రమం పెద్ద ఎత్తున భక్తులు పాలుగ్గొని విజయవంతం చేయవలసిందిగా ఆలయ కమిటీ సభ్యులు తాతినేని సదాశివరావు, దొనవల్లి వెంకట సుబ్బారావు, గ్రామ పెద్దలు ప్రతాప్, ప్రకాష్, పాండురంగావు తదితరులు కోరారు.

# ఏపిలోని అంగన్వాడీ కేంద్రాలకు పిఎం సూర్య ఘర్ స్కీమ్ కింద సౌర విద్యుత్ అందించాలి

● కేంద్ర ప్రభుత్వానికి ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) సూచన ● లోక్ సభలో 377 కింద అంగన్వాడీ కేంద్రాలకు సౌర విద్యుత్ అంశం ప్రస్తావన

**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 55,607 అంగన్వాడీ కేంద్రాలు వుండగా వాటిలో 8,455 కేంద్రాలకు విద్యుత్ సదుపాయం లేదు. పిఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన పథకం పరిధిని విస్తరించి అంగన్ వాడీ కేంద్రాలను ఆపథకం కిందకు తీసుకువస్తే అంగన్వాడీ కేంద్రాలకు నిరంతరం సౌర విద్యుత్ అందించే అవకాశం ఏర్పడుతుంది. చిన్నారులకు ప్రాథమిక సౌకర్యాలు, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడంలో కీలకమైన అంగన్వాడీ కేంద్రాలను పిఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన పథకంలో చేర్చాలని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం రూల్ 377 ప్రకారం లోక్ సభ దృష్టికి ఈ అంశాన్ని తీసుకొచ్చారు. వేసవికాలంలో గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయాలు వుండటం వల్ల అంగన్ వాడీ కేంద్రాల్లోని చిన్నారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నట్లు తెలిపారు. దీని ప్రభావం చిన్నారుల హాజరుపై పడటంతో పాటు, పిల్లలకు అవసరమైన సంరక్షణ సరిగ్గా అందటం లేదని పేర్కొన్నారు. పిఎం సూర్య ఘర్ పథకం కిందకు అంగన్ వాడీ కేంద్రాలను తీసుకువస్తే నిరంతరం సౌర విద్యుత్ అందించే అవకాశం ఏర్పడుతుందని



తెలిపారు. నిరంతరం విద్యుత్ సరఫరా వుంటే పిల్లల పరిస్థితులను గణనీయంగా మెరుగుపరుస్తుందని తెలిపారు. అలాగే ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన పథకం రూ.75,021 కోట్ల భారీ బడ్జెట్తో 2026-27 ఆర్థిక సంవత్సరానికి వరకు అమలు చేయబడుతున్నది. ఎన్టీఆర్ జిల్లాలో ఈ పథకాన్ని ప్రజలకు మరింతగా చేరువ చేసేందుకు జిల్లా కలెక్టర్ తో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించి సూర్య ఘర్ పథకం పై అవగాహన కల్పించాము. ఫలితంగా ఎన్టీఆర్ జిల్లా నుంచి సూర్య ఘర్ పథకం కోసం దరఖాస్తుల సంఖ్య 60 వేలు మించి రావటం జరిగిందన్నారు. ఈ పథకం కింద 2025 నాటికి అన్ని ప్రభుత్వ భవనాలపై రూఫ్టాప్ సోలార్ ప్యానెల్స్ అమర్చటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఈ పథకం వినియోగం ద్వారా అటు ప్రభుత్వానికి, ఇటు ప్రజలకు విద్యుత్ బిల్లుల వ్యయం తగ్గటంతోపాటు , విద్యుత్ అవసరాలను స్వయంగా తీర్చుకోగలమని పేర్కొన్నారు.. అంగన్ వాడీ కేంద్రాల్లోని పిల్లల సంరక్షణకి ఎలాంటి అంతరాయం లేని విద్యుత్ సరఫరా చాలా కీలకమని ప్రభుత్వానికి గుర్తు చేశారు. పిఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన పథకంలోకి అంగన్ వాడీ కేంద్రాలను తీసుకువచ్చి పిల్లలకు ప్రాథమిక సౌకర్యాలు కల్పించడంలో తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఎస్సై చొరవతో పారిశుద్ధ్యం పై అవగాహన



**చేజర్ల ఫిబ్రవరి 03 (వార్తాప్రభ)** మండలంలోని ఆదురుపల్లి కూడలిలో సోమవారం పారిశుద్ధ్య సమస్యను గమనించిన స్థానిక ఎస్సై తిరుమలరావు వెంటనే స్పందించారు.గ్రామంలో చెత్త మరియు చోరీలు సమస్యపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారని గమనించిన ఎస్సై ప్రధాన రహదారి కావడంతో ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించారు.పరిస్థితిని మెరుగుపరిచేందుకు గ్రామ పంచాయతీ కార్యదర్శి రామయ్యను ఫోన్ ద్వారా సంప్రదించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.దీనిపై కార్యదర్శి స్పందించి పారిశుద్ధ్య నియమాలను పాటించాల్సిన అవసరాన్ని తెలియజేస్తూ స్థానికులకు నోటీసులు జారీ చేశారు.ఈ క్రమంలో ఫిబ్రవరి 5న ఉదయం 11 గంటలకు ఆదూరుపల్లి గ్రామ సచివాలయంలో అవగాహన సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించారు.

## న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ కార్యాలయంలో సామూహిక అక్షరాభ్యాస వేడుకలు



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వసంత పంచమి పురస్కరించుకొని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ ఎన్టీఆర్ జిల్లా నగర అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ పాల్గొని సంస్థ కార్యక్రమాలు సేవలను అభినందించారు. విద్యార్థిని విద్యార్థులకు తీర్చిదిద్దే తీరు ఎంతోమందికి ఆదర్శనీయమని తెలియజేస్తూ విద్యార్థిని విద్యార్థుతో అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం పేద విద్యార్థిని విద్యార్థులకు ఆశీర్వచనాలు అందిస్తూ మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని ఆ సరస్వతి కటాక్షం ఈ సంస్థమీద ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అమ్మ తల్లి రవీంద్రనాథ్ రెడ్డి ప్రసంగిస్తూ సరస్వతి పూజ సాంప్రదాయ బద్ధంగా అక్షరాభ్యాసం చేయిస్తూ సుమారు 100 మందికి పరీక్ష అట్టలు పలకలు కాపీ రైటింగ్ బుక్స్ డ్రాయింగ్ బుక్స్ పెన్సిల్స్ సెట్స్ పెన్నులు పుస్తకాలు అందించడాన్ని అభినందించారు. కార్యక్రమం సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి సాయి వినయ్ కుమార్ విద్యార్థినీ విద్యార్థులకు అందిస్తున్న సేవలను పలువురు కొనియాడారు. ప్రజా వైద్యశాల డాక్టర్ శ్రావణ్ కుమార్, ఏపీ ఎంపీ ఉమెన్స్ వింగ్స్ వైస్ ప్రెసిడెంట్ పొట్నూరి రాజ్యలక్ష్మి, తెలుగుదేశం పార్టీ బీసీ నాయకుడు పట్నాల హరిబాబు బిజెపి నాయకులు సాయిరామ్ ,బుజ్జి అరవింద్ రాజేష్ జయలక్ష్మి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైసిపి జిల్లా అధ్యక్షులు డిఎన్ఆర్ ను కలిసిన నియోజకవర్గ వైసిపి అనుబంధ విభాగం అధ్యక్షులు.



**కైకలూరు ఫిబ్రవరి 3 (వార్తా ప్రభ)**ఏలూరు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, కైకలూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు ను మర్యాదపూర్వకంగా కలిసిన కైకలూరు నియోజకవర్గ వైయస్సార్సీపి అనుబంధ విభాగ అధ్యక్షులు. నియోజకవర్గ ప్రచార విభాగ అధ్యక్షులుగా పాము రవికుమార్, నియోజకవర్గ పంచాయతీరాజ్ విభాగ అధ్యక్షులుగా గుడివాడ రాజ సత్య ప్రసాద్(బాబి), నియోజకవర్గ అంగన్వాడి విభాగ అధ్యక్షురాలుగా కూరేళ్ల మరియమ్మ,నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షుడిగా దొంతు యజ్ఞ నారాయణ నియమించిన సందర్భంగా వీరు కైకలూరు ఏలూరు రోడ్ లోని డిఎన్ఆర్ కార్యాలయంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపి, దుస్సాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ సంఘ అధ్యక్షులు కోమటి విష్ణువర్ధన్,చిట్టూరి మురళి, మండవల్లి మండల పార్టీ అధ్యక్షులు బేతనపూడి ఏసేబు రాజు, కైకలూరు మండల పార్టీ అధ్యక్షులు సింగంశెట్టి రాము,అయ్యవారి రుద్రవరం సర్పంచ్ బోనం శేషగిరి,పెరికేగూడెం సర్పంచ్ సత్యనారాయణ,ఎంపీటీసీ సభ్యులు పెరుమళ్ళ లక్ష్మీకాంతమ్మ,పేరే రామకృష్ణ,కురెళ్ళ సుబ్రహ్మణ్యం,వల్లూరి బుల్లయ్య,కులవర్తి నంది బాబు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవిద్యాంజలి హైస్కూల్ లో వసంత పంచమి సామూహిక అక్షరాభ్యాస వేడుకలు

● హిందూ, ముస్లిం, క్రైస్తవ మాతృమూర్తుల చేతుల్లో ఓనమాలు దిద్దిన చిన్నారులు ● పూజారి దివి రాఘువేంద్ర శర్మ వేద మంత్రాలు మధ్య సామూహిక అక్షరాభ్యాసం

**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వసంత పంచమి సందర్భంగా విజయవాడ వించిపేట, లోని శ్రీవిద్యాంజలి హైస్కూల్ లో సోమవారం ఉదయం హిందూ సంప్రదాయం ప్రకారం అక్షరాభ్యాస మహోత్సవము శాస్త్రోక్తం గా, వేదమంత్రాలతో ఘనంగా జరిపినట్లు ప్రిన్సిపాల్ పుప్పాల శ్రీనివాసరావు తెలియజేసారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ పూజారి దివి రాఘవేంద్ర శర్మ వేద మంత్రాల సాక్షి గా కులమతాలకు అతీతంగా హిందూ సంప్రదాయం ప్రకారం జరిగిన ఈ సామూహిక అక్షరాభ్యాసంలో అన్ని మతాలకు చెందిన మాతృమూర్తులు తమ తమ చిన్నారులతో ఓనమాలు దిద్దించడం హర్షించదగిన విషయం అన్నారు. ఇలాంటి సందేశాత్మక కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ప్రతీ సంవత్సరం ఈ సరస్వతీ పూజ కార్యక్రమం 25సం. లుగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దాదాపు 60మంది తల్లిదండ్రులు పాల్గొని వారి చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులకు పలక, బలపం మరియు బ్యాగ్ ఉచితంగా అందించారని శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ అతిధిగా గా ఆకుల శ్రీనివాసరావు హాజరయ్యారు. చిన్నారులకు పలక, బలపాలు పంపిణ్ణీశారు. ముఖ్యంగా ఈ అక్షరాభ్యాస%శీ% లో మతాలకు అతీతంగా ఎక్కువ మంది ముస్లిం సోదరీ మణులు పాల్గొనటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని ఆకుల శ్రీనివాసరావు అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో







కఠారి జస్వంత్ బాబు,వై బాబురావు, ఎస్ కే ఖాదర్ బాషా,మేక కృష్ణ శేఖర్, టి సునీల్ కుమార్, ప్రశాంత్ కుమార్, అల్లం పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్పై తెలంగాణ కాంగ్రెస్ ఆందోళన..



**ఎల్బీనగర్/వార్తప్రభ (ఫిబ్రవరి3):**కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు న్యాయం జరగకపోవడంపై టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు,రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద డిసిసి అధ్యక్షుడు మరియు టియుఎఫ్ఐడిసి,చైర్మన్ చల్లా నరసింహారెడ్డి నేతృత్వంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రానికి రావాల్సిన నిధుల కేటాయింపులో కేంద్రం వివక్ష చూపుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామిరెడ్డి, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ తదితర నేతలు కేంద్రంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. బీజేపీ ఎంపీలు తెలంగాణకు న్యాయం చేయడంలో విఫలమయ్యారని, వారు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద పెద్ద స్థాయిలో ధర్నా నిర్వహిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పిసీసీ నాయకులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు,మహిళా నేతలు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు

## శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయం మొదటి వార్షికోత్సవం..





పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్..

**జవహర్ నగర్, ఫిబ్రవరి, 03:(వార్తా ప్రభ)** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 28వ డివిజన్ లో గల శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయం మొదటి వార్షికోత్సవం, అమ్మవారి కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్. ముత్యాలమ్మ తల్లి చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వజ్రేష్ యాదవ్ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్,బూడిద వెంకటేష్, సీనియర్ నాయకులు సదానందం,అరకల అనిల్ ముదిరాజ్,భాషవల్లి రమేష్ చారి,మాజీ కార్పొరేటర్,కాంగ్రెస్ నాయకులు మరియు చామకూర మహేందర్ రెడ్డి, జిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండలు ముదిరాజ్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది

### రాం కో సిమెంట్స్ ప్రెసిడెంట్



**జగ్గయ్యపేట ఫిబ్రవరి 3 (వార్తప్రభ)**మండలంలోని బుదవాడ గ్రామానికి రాం కో సిమెంట్స్ యాజమాన్యం సి ఎస్ ఆర్ నిధుల ద్వారా సుమారు రూ. 96,000/- విలువైన ఎల్ ఈ డి వీధి దీపాలను గ్రామ అభివృద్ధి కమిటీకి అందచేశారు. గ్రామాల అభివృద్ధికి తమ సహకారం ఎల్లపుడూ ఉంటుంది అని రాం కో సిమెంట్స్ ప్రెసిడెంట్ ఆశిష్ కుమార్ శ్రీవాత్సవ తెలియచేశారు. మరియు ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్కిల్, జగ్గయ్యపేట వారికి రు.1,12,000/- విలువ చేసే రెండు కంప్యూటర్ సిస్టమ్స్ ను వితరణ చేశారు.ఈ కార్యక్రమానికి రాం కో సిమెంట్స్ ప్రెసిడెంట్ మాన్యుఫాక్చరింగ్ ఆశిష్ కుమార్ శ్రీవాత్సవ్, సీనియర్ జి యం (అకౌంట్స్ మరియు అడ్మిన్) ఫరూక్ మొహమ్మద్, జి యం (మైన్స్) జానీ రెడ్డి, సీనియర్ డీజీఎం (మానవ వనరుల విభాగం) ఎం. రామకృష్ణ సాయి, సీనియర్ మేనేజర్ (సెక్యూరిటీ విభాగం) కె. శివాజీ, ఇనస్పెక్టర్ ఆఫ్ సర్కిల్ జగ్గయ్యపేట పి వెంకటేశ్వర్లు, బుదావాడ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు

## గుణదల దేవినేని పార్టీ కార్యాలయంలో ట్రేడ్ యూనియన్ లోకి కొత్తగా చేరిన ఆటో డ్రైవర్లు





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ట్రేడ్ యూనియన్ నాయకుడు విశ్వనాథ్ రవి ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్స్ బందర్ రోడ అంబేద్కర్ విగ్రహం దగ్గర అటో స్టాండ్ లో డ్రైవర్లు వైయస్సార్సీపి ట్రేడ్ యూనియన్ నాయకులు కలిసితో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ గుణదల పార్టీ కార్యాలయం లో విశ్వనాథ రవి సమక్షంలో ట్రేడ్ యూనియన్ నాయకులు నూతనంగా సభ్యతలు తీసుకున్నారు. బందర్ రోడ్డు అంబేద్కర్ విగ్రహం వద్ద ఆటో స్టాండ్ డ్రైవర్లు కార్మికుల ట్రేడ్ యూనియన్ నాయకుడు ఈ సందర్భంగా విశ్వనాథ్ రవి మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ అధికారంలో ఉన్న లేకుండా నిరంతరం ఆటో డ్రైవర్లు కు మరియు కార్మికులకు ఎప్పుడు అండగా ఉండిద్దని. మీకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా వైఎస్ఆర్సిపి ట్రేడ్ యూనియన్ ఎప్పుడు మీకు పూర్తిస్థాయి సహకారాలు యూనియన్ ద్వారా అందిస్తామని నాయకుడు రవి అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాలనీ. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ.కొరగంజి సత్యనారాయణ.. మరియు ప్రెసిడెంట్ ఎస్.కె భాష.. వైస్ ప్రెసిడెంట్.. ఎస్ డి ఇస్మాయిల్.. సెక్రటరీ వెంకటేశ్వరరావు.. జనరల్ సెక్రెటరీ రాజేష్.. కోశాధికారి నరేష్.. ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## లక్షల డప్పులు సాంస్కృతిక ప్రదర్శన పోస్టర్లు ఆవిష్కరణ



**కలువాయి ఫిబ్రవరి 3 (వర్తాప్రభ)** ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ లో జరుగు లక్షల డప్పులు వేల గొంతులు మహా సాంస్కృతిక ప్రదర్శన ను విజయవంతం చేయాలని కలువాయి లోని అరుంధతీయ వాడలో పోస్టర్లు ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. హైదారాబాద్ లో జరిగే ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ డప్పులతో వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు దండు భార్గవ్ మాదిగ మరియు ఎమ్మార్పిఎస్ నాయకులు పెంచల నరసయ్య నవీన్ శివ రమేష్ కిషోర్ మహేష్ మరియు మాదిగ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## అరుదైన నాయకుడు అండ్రాజు వెంకట సుబ్బారావు



**కోడూరు, ఫిబ్రవరి 3 (వార్తా ప్రభ) :**అరుదైన నాయకుడు అండ్రాజు వెంకట సుబ్బారావు అని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. సోమవారం కోడూరు మండలం సాలెంపాలెం శివారు వేణుగోపాలపురంలో గ్రామ ప్రముఖులు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ అండ్రాజు బేబీ సరోజినీ భర్త స్వర్గీయ అండ్రాజు వెంకట సుబ్బారావు సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా అండ్రాజు వెంకట సుబ్బారావు (వెంకటేశ్వరరావు) చిత్రపటానికి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ నీతి నిజాయితీలతో నిస్వార్థంగా గ్రామ అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా సేవలు అందించిన అండ్రాజు ప్రజల హృదయాల్లో చిరస్మరణీయులయ్యారని అన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ మత్స్యకార విభాగం రాష్ట్ర కార్యదర్శి లంకె యుగంధర్, రాష్ట్ర నాయకులు అండ్రాజు శ్రీనివాసరావు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు బచ్చు వెంకట్ నాథ్ ప్రసాద్, పార్టీ మండల అధ్యక్షులు మర్రె గంగయ్య, టీడీపీ మత్స్యకార విభాగం రాష్ట్ర నాయకులు లకనం నాగాంజనేయులు, ఎంపీటీసీ లంకె భాస్కరరావు, మాజీ ఎంపీటీసీ కొప్పనాతి సత్యనారాయణ, మత్స్యకార నాయకులు కోలా బాలాజీ, నడకుదుటి రాధాకృష్ణమూర్తి, కూటమి నాయకులు పూతబోయిన సీతా రత్న సాయిబాబు, కాగిత రామారావు, పూతబోయిన కరుణకుమార్, కూరాకుల చంద్రశేఖర్, కూరాకుల కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.పరామర్శ:అనంతరం కోడూరు మండలం పిట్టల్లంకలో జనసేన పార్టీ నాయకుడు, వార్డ్ సభ్యుడు నడకుదుటి రత్న ఆంజనేయులును ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పరామర్శించారు. ఇటీవల రత్న ఆంజనేయులు తండ్రి నడకుదుటి రాజేశ్వరరావు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా రత్న ఆంజనేయులును పరామర్శించి ధైర్యం చెప్పారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రాజేశ్వరరావు మృతికి సంతాపం, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

# గుడివాడ మానవతా ఆధ్వర్యంలో అన్నదానం..





**గుడివాడ,ఫిబ్రవరి 3 (వార్తాప్రభ) :** సోమవారం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గుడివాడ సభ్యుడైన సూర పునేని రాజగోపాల్ తండ్రిగారైన సూరపు నేని శాసగిరి రావు గారి 16వ వర్ధంతి సందర్భంగా మన గుడివాడ లోని ఏజికే స్కూల్ ప్రక్కనగల అన్న క్యాంటీన్ నందు సోమవారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం సూరపనేని రాజగోపాల్ శ్రీలక్ష్మి దంపతుల సౌజన్యముతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణాజిల్లా నియంత్రణ కన్వీనర్ పొట్లూరి వీర శేషగిరి రావు, ఉమ్మడి కృష్ణాజిల్లా ప్రెసిడెంట్ దండమూడి జయలక్ష్మి, దండమూడి సీతారామస్వామి గుడివాడ యూనిట్ వైస్ ప్రెసిడెంట్ కార్యవర్గ సభ్యులు చలువది మోహన్ రావు, బి రాధాకృష్ణ మెరుగుమాల బ్రహ్మయ్య, గుత్తా లక్ష్మి, ఉప్పలపాటి రాధా హెడ్ మిస్ట్రెస్ లక్ష్మీ నరసమాంబ తదితరులు పాల్గొన్నట్లు కార్యదర్శి నందమూరి పద్మజ తెలియజేశారు.

**ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో.. :** ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ లైఫ్ ప్యాటర్న్ సభ్యులు పి. వి.సత్యనారాయణ గారి తల్లి స్వర్గీయ పునుకొల్లు లక్ష్మీబాయమ్మ 12వ వర్ధంతి సందర్భంగా స్థానిక పార్కు వద్ద గల అన్న క్యాంటీన్ నందు అన్నదాన కార్యక్రమం సోమవారం మధ్యాహ్నం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో 204 ఎలెక్ట్ గవర్నర్ లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు, బొప్పన కుటుంబరావు, మున్నలూరి రామకృష్ణ, పొన్నూరు సత్యనారాయణ, అధ్యక్షుడు కోనరామారావు కార్యదర్శి దిమ్మిటి శ్రీనివాసరావు, వంగపండు బ్రహ్మాజీ, కె. సూర్యనారాయణ, మసిముక్కు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నిక నేటికి వాయిదా

- వైసిపి అరాచకాలను తట్టుకోలేకనే కౌన్సిలర్లు దేశం పార్టీలోకి చేరారు
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,ఫిబ్రవరి 3 (వార్తాప్రభ) :** అధిష్టానం నుంచి స్పష్టమైన సంకేతాలు రానందున మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్ని కను నేటికీ వాయిదా వేయడం జరిగిం దని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు.సోమవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకరులతో విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లా డుతూ చైర్ పర్సన్ ఎన్నికపై అధిష్టానం నుంచి స్పష్టమైన ఆదేశాలు రావాల్సి ఉన్నందున ఎన్నిక వాయిదా వేయడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా వైసీపీ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ చేసిన వ్యాఖ్యలను సౌమ్య తిప్పి కొట్టారు. వైసిపి అరాచకాలను తట్టుకోలేకనే కౌన్సిలర్లు ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరారని ఆమె తెలిపారు. స్థానిక జగజీవన్ రామ్ హాల్లో జరిగిన మునిసిపల్ సమావేశం కోరం పూర్తికానందున నేటికి వాయిదా వేసినట్టు ఆర్డిఓ కే బాలకృష్ణ తెలిపారు. ఈ సమావేశంలో పురపాలక సంఘం చైర్ పర్సన్ ని ఎన్నుకోనుండటంతో సర్వత్ర ఉత్కంఠత నెలకొన్నది.వైసీపీ పార్టీకి చెందిన ఐదుగురు కౌన్సిలర్లు హాజరుకాగా వారిలో 19వ వార్డుకు చెందిన మంద మరియమ్మ రెండు రోజుల క్రితం ఆ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్టు ప్రకటించడం పాఠకులకు తెలిసినదే. సమావేశానికి హాజరైన మరియమ్మ హాజరు పట్టికలో సంతకం చేసి సమావేశం హాలు నుండి బయటకు వెళ్లారు. అదేవిధంగా సమావేశం నిర్వహించేటందుకు ప్రత్యేకించి చైర్పర్సన్ ని ఎన్నుకునే ప్రక్రియలో 9 మంది సభ్యులు హాజరు కావలసి ఉండగా కేవలం నలుగురు సభ్యులే ఉండటంతో నేటికీ వాయిదా వేస్తున్నట్టు ఆర్డీవో బాలకృష్ణ తెలిపారు.

# త్రిశక్తి నిలయంలో సామూహిక అక్షరాభ్యాసం



**నందిగామ,ఫిబ్రవరి 3 (వార్తాప్రభ) :** శ్రీ పంచమి సరస్వతి అమ్మవారి జన్మదినంగా జరుపుకోవడం వలన విద్యార్థులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. సోమవారం స్థానిక పల్లగిరి గట్టుపై వేంచేసి ఉన్న శ్రీ శక్తి అమ్మవార్ల ఆలయంలో 50 మంది కి సామూహిక సరస్వతి పూజ,30 మంది విద్యార్థిని విద్యార్థులకు అక్షరాభ్యాసములను ఆలయ అర్చకులు రాజేష్ శర్మ నిర్వహించారు. అనంతరం ఆలయ దర్శనానికి వచ్చినటువంటి 100 మంది విద్యార్థినీ విద్యార్థులకు పుస్తకములు,పెన్నులు అమ్మవారి కంకణములు బహుకరించారు.కమిటీ సభ్యులు గంగుల దుర్గాప్రసాద్,కొప్పు హనుమంతరావు ఇతర కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

# గల్లీ నుంచి ఢిల్లీ కైనా ఉదారతలో శ్రీమంతుడు ఆయనే



**విస్సన్నపేట,ఫిబ్రవరి 3 (వార్తాప్రభ) :** జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపీ కరియాసి అన్నట్లు జన్మభూమి స్వర్గధామంగా చేయాలని లక్ష్యంతో లయన్ ఎన్ టి వెంకటేశ్వరరావు తరగతి గదుల బాల్యం నుండే స్నేహ తత్పర్తతో తోటి విద్యార్థులకు పెన్సిల్లు పెన్నులు నోట్స్ ఇచ్చేవారని సమకాలీకులు తెలియజేస్తున్నారు. సొంత ఊరును మాత్రమే కాకుండా ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట మండలం తో పాటు పలు జిల్లాలలో కూడా ఆయన ఆర్థిక చేయూత జరిగింది. లైన్స్ క్లబ్ ఆఫీస్ విస్సన్నపేట వ్యవస్థాపక సభ్యులుగా డాక్టర్ బండి గోపాలరావు డాక్టర్ బొమ్మ రెడ్డి రామిరెడ్డి గుత్తా చంద్రశేఖర్ ప్రసాద్( చందు) తదితరులు సమకాలీకులుగా లైన్స్ క్లబ్ ద్వారా అనేక సేవలో అందించడం జరిగింది. బడులు గుడులు పేదల వివాహాలు మాత్రమే కాకుండా విశ్వబ్రాహ్మణ కళ్యాణ మండపానికి లక్షలాది రూపాయలు విలువచేసే స్థలాన్ని సేవే లక్ష్యంగా అందించడం జరిగింది. విస్సన్నపేట మండలంలో సత్తుపల్లి రోడ్డు వెడల్పు విషయంలోనూ డ్రైనేజీ ఏర్పాటు గాంధీ బొమ్మ దగ్గర నుండి అంబేద్కర్ సెంటర్ వరకు డివైడర్లు ఏర్పాటు నైనానందకారంగా న బూతు నభవిష్యత్తు అన్న చందంగా ఏర్పాటు చేయటం రోడ్ల నిర్మాణంలోనూ ఆయన మార్క్ కనపడిందని సత్తుపల్లి రోడ్డు లోని గృహ యజమానులతో మాట్లాడి స్థలాన్ని సేకరించి డ్రైనేజీలు కట్టడం జరిగిందని ఆయనకి ఆయనే సాటిని అలాంటి మహోన్నత వ్యక్తికి సోక్రటీస్ సోషల్ రీచార్జ్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేయటం మనందరికీ గర్వకారణం అని లైన్స్ క్లబ్ సభ్యులతో పాటు పలువురు రాజకీయ నాయకులు వ్యాపారస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్ డాక్టర్ బండి గోపాలరావు, వికాస్ విద్యాసంస్థల అధినేత నరెడ్ల నర్సిరెడ్డి ప్రత్యేక అతిథులు డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ లయన్ ఎం రామారావు డిస్టిక్ కోఆర్డినేటర్ ఎం రవీంద్ర ఫ్యామిలీ ఉమెన్స్ స్పెషలిస్ట్ అక్కినేని లక్ష్మీ ఈశ్వర్ ఎం చక్రధర్ ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి ఆర్ కొండలరావు జె వెంకటేశ్వరరావు ఎన్ వి ఎస్ వి ప్రసాద్ ఎన్ సి హెచ్ రాజేశ్వరరావు ఎస్ ఎన్ వి సుబ్బారావు పోగ్రామ్ కమిటీ చైర్పర్సన్ లయన్ నర్సిరెడ్డి ప్రోగ్రాం కమిటీ కార్యదర్శి లయన్ జాన్ బాబు టిడిపి రాష్ట్ర నాయకులు నెక్కలపు వెంకటేశ్వరరావు (బద్దె ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు నెక్కలపు శ్రీనివాసరావు (దాబా శ్రీను) కుక్కడపు నాగేశ్వరరావు ఇంజనీర్ మేడా శ్రీనివాసరావు లాయర్ కంచర్ల ముత్య ప్రసాద్ ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్ నాదెళ్ల నాగమణి సత్యనారాయణ దంపతులు ఎన్ వాణిశ్రీ వి కృష్ణ ప్రసాద్ కే బద్రి శ్యామ్ కే రాజేష్ కన్నా, మాజీ సర్పంచ్ పల్లెపా%శీ% లక్ష్మయ్య, లయన్ జె రంగారెడ్డి రెడ్డిగూడెం వికాస్ ప్రిన్సిపాల్ డిఎస్ఆర్ బిజెపి తిరువూరు నియోజవర్గ కన్వీనర్ పి రామచంద్రరావు దానియేలు ఎం శ్రీనివాసరావు కిట్టు మ్యాంగోస్ కిట్టు జిల్లా టిడిపి నాయకులు రాయల సుబ్బారావు తెల్ల దేవరపల్లిపల్లి గ్రామ ప్రముఖులు రాజా క్లబ్ అధ్యక్షులు వి కిరణ్ కార్యదర్శి టైటాన్స్ తదితరులు పాల్గొన్నారు. విస్సన్నపేట మైలవరం తిరువూరు నూజివీడు నరసింహారావు పాలెం ప్లాటినం లైన్స్ క్లబ్ సభ్యులు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లయన్స్ జిల్లా గవర్నర్ గద్దె శేషగిరి విశిష్ట అతిథులు పివి సతీష్ కుమార్ డి శ్రీ శాంతి ఎం ఉపేంద్ర ఏ ఆర్ కే చౌదరి జే ఎన్.శంకర్ గుప్తా వివిపిఎస్ ఆంజనేయులు వి నివృత రావు ఎల్ శివ శంకర్ డి జోని కుమారి వైపిసి ప్రసాద్ ఏ కోటిరెడ్డి వివిఎస్ వి ప్రసాద్ ఎం వెంకటేశ్వర్ రావు కె శ్రీనివాసరావు కె.వి.రమణారావు వి భాస్కరరావు జి విద్యావతి డీకే కుమార్ డి గోపీనాథ్ టి దుర్గా మల్లేశ్వరరావు తదితరులు పాల్గొనగా సభా కార్యక్రమ నిర్వాహకులుగా వ్యాఖ్యాతగా లయన్ ఎడివి హజరత్తయ్య గుప్త పాల్గొన్నారు

# రంగన్నగూడెంలో వ్యవసాయ భూములకు మార్కెట్ విలువ ఎకరానికి 23 లక్షలుగా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

- ఫలించిన రంగన్నగూడెం గ్రామ ప్రజా ప్రతినిధుల కృషి - ఆనందం వ్యక్తం చేస్తున్న రైతులు





**హనుమాన్ జంక్షన్,ఫిబ్రవరి 3 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, రంగన్నగూడెం గ్రామంలో ఉన్న వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ విలువ చుట్టు ప్రక్కల గ్రామాలకంటే అతి తక్కువగా ఉండటంతో గత నెలలో రంగన్నగూడెంలో వ్యవసాయ భూముల విలువను కనీసం 30లక్షలకు పెంచాలని గ్రామ ప్రముఖులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎం.పి.టి.సి సభ్యులు పుసులూరి లక్ష్మీనారాయణ, ఎం.పి.సి.ఎస్ అధ్యక్షులు మొవ్వా శ్రీనివాసరావు తదితరులు కృష్ణాజిల్లా రిజిస్ట్రేషన్ & స్టాంపుల శాఖ జిల్లా రిజిస్ట్రారుకు, జిల్లా కలెక్టరుకు విజ్ఞప్తి చేసిన మీదట ఆ వినతిపత్రాన్ని జిల్లా మార్కెట్ విలువల రివిజన్ కమిటీకి పంపి రంగన్నగూడెం గ్రామ స్థాయిలో భూముల మార్కెట్ విలువలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వటం జరిగింది. ఈ నివేదిక ఆధారంగా పిబ్రవరి 1వ తేదీ నుంచి రాష్ట్రంలో అన్ని గ్రామాల్లో వ్యవసాయ భూముల ధరలను రాష్ట్ర ప్రభుత్వం పెంచిన సందర్భంగా రంగన్నగూడెంలోని వ్యవసాయ భూములకు కనీస మార్కెట్ విలువ 23లక్షలుగా నిర్ణయించటం జరిగింది. గ్రామంలో ఇళ్ళ స్థలాలకు పనికివచ్చే వ్యవసాయ భూములకు కనీసం మార్కెట్ విలువ ఎకరానికి 30 లక్షలుగా నిర్ణయించారు. రంగన్నగూడెం గ్రామ ప్రజా ప్రతినిధులు కోరిన విధంగా రంగన్నగూడెంలో వ్యవసాయ భూముల మార్కెట్ విలువ పెంచటానికి కృషి చేసిన గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు కి, రాష్ట్ర ప్రభుత్వానికి రంగన్నగూడెం గ్రామ ప్రజా ప్రతినిధులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా రంగన్నగూడెం నుండి ఈరోజు ఉదయం ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ కానుమోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో క్రయవిక్రయాలకు సంబంధించి ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల కంటే అధిక ఫీజులు వసూలు చేసే విషయాన్ని కృష్ణాజిల్లా స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ శాఖ జిల్లా రిజిస్ట్రార్ ఎమ్.ఎస్.జి.కె మూర్తి దృష్టికి తీసుకురాగా త్వరలోనే సబ్ రిజిస్ట్రార్ లబ్ధిదారులు, స్టాంపు వెండర్లు, డాక్యుమెంట్ రైటర్లు, బాపులపాడు మండల ప్రజాప్రతినిధులతో ఒక అవగాహనా సదస్సు ఏర్పాటు చేసి కానుమోలు సబ్ రిజిస్ట్రార్ పరిధిలో క్రయవిక్రయాలు పారదర్శకంగా జరగటానికి అన్నిరకాల చర్యలు తీసుకుంటామని జిల్లా రిజిస్ట్రార్ హామీ ఇచ్చారని "ఆళ్ళ"తెలిపారు.

# మంత్రి సుభాష్ వీరాభిమాని తిరుమలకు పాదయాత్ర

- సుందరపల్లి నుంచి తిరుమల వరకు సుమారు 600 కిమీ నడక
- కొబ్బరికాయ కొట్టి పాదయాత్ర ప్రారంభించిన మంత్రి సుభాష్



**కె.గంగవరం,ఫిబ్రవరి 3 (వార్తాప్రభ) :** కె.గంగవరం మండలం సుందరపల్లి గ్రామానికి చెందిన రంకిరెడ్డి మణికంఠ అనే యువకుడు తిరుమల శ్రీవారి దర్శనానికి పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. ఈ పాదయాత్ర తన కోర్కెలు తీర్చమని మొక్కెందుకో.. తన బంధువుల కష్టాలు తీర్చమని కాదు సుమీ ..తన అభిమాన నాయకుడు,రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ గత సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో రామచంద్రపురం నియోజకవర్గం నుంచి విజయం సాధించాలని కోరుతూ అప్పట్లో తిరుమల శ్రీవారికి మొక్కుకున్నాడు.ఆ యువకుని న్యాయమైన కోరికను కరుణించిన ఆ శ్రీవారు రామచంద్రపురం నియోజకవర్గ ప్రజల ద్వారా ఆ యువకుని కోరిక తీర్చారు. గత సార్వత్రిక ఎన్నికల్లో రామచంద్రపురం నియోజవర్గం నుంచి తన అభిమాన రాజకీయ నాయకుడు వాసంశెట్టి సుభాష్ సుమారు 28 వేల ఓట్లు భారీ మెజారిటీతో గెలుపొందారు.ఆ తర్వాత అనూహ్యంగా క్యాబినెట్లో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. నా కోరిక తీర్చావా స్వామి.. అంటూ ఆ అభిమాని మణికంఠ ఆనందానికి అవధులు లేవు.తన మొక్కు తీర్చుకునేందుకు నడక యాత్ర చేపడుతూ మంత్రి సుభాష్ ను ఆహ్వానించి,ఆశీస్సులు తీసుకుని గ్రామ పెద్దల సమక్షంలో తిరుమలకు బయలుదేరారు. ముందుగా సుందరపల్లి గ్రామంలో ఉన్న శ్రీ ఆంజనేయస్వామి సన్నిధిలో పూజలు చేసి మంత్రి సుభాష్ తో తిరుమలకు పాదయాత్ర ప్రారంభించారు.మంత్రి సుభాష్ చేస్తున్న సేవా కార్యక్రమాలు, మానవత్వం పట్ల రామచంద్రపురం నియోజవర్గంలోని ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్న తరుణంలో, మరో వీరాభిమాని సుమారు 600 కిలోమీటర్లు మంత్రి సుభాష్ క్షేమం కోరుతూ పాదయాత్ర చేపట్టడం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో చర్చనీయాంశమైంది. ఎంత అభిమానం లేకుండా 600 కి.మీపాదయాత్ర చేపడతాడంటూ మణికంఠ అభిమానాన్ని పలువురు ప్రశంసిస్తున్నారు. సామాన్య ప్రజల్లో మంత్రి సుభాష్ సంపాదించుకున్న మంచి పేరుకు ఈ సంఘటన ఉదాహరణగా నిలుస్తుంది అనడంలో సందేహం లేదు.

# సుపారి బ్యాచ్ అరెస్ట్

- ఐతవరం గ్రామానికి చెందిన వ్యక్తిని హత్య చేసేటందుకు రెక్కి నిర్వహించిన నలుగురు వ్యక్తులు
- నాలుగు కోడి కత్తులు, బైక్, 2000 రూపాయలు నగదు స్వాధీనం
- నిందితులను మీడియా ముందు హాజరు పరిచిన ఎసిపి తిలక్



**నందిగామ,ఫిబ్రవరి 3 (వార్తాప్రభ) :** లక్ష రూపాయలు సుపారీ తీసుకొని ఐతవరం గ్రామానికి చెందిన మువ్వా గోపిని హత్య చేసేందుకు రెక్కి నిర్వహిస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్టు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏ జి పి తిలక్ తెలిపారు.సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ తిలక్ నలుగురు నిందితులను హాజరుపరిచారు.ఏసీపి తెలిపిన వివరాల మేరకు ఐతవరం గ్రామానికి చెందిన కోలా నరసింహారావు కుమార్తె అదే గ్రామానికి చెందిన మువ్వ వీర్రాజును ప్రేమ వివాహం చేసుకున్నట్టు తెలిపారు.కుమార్తె ప్రేమ వివాహం అంగీకరించని కోలా నరసింహారావు ఆ వివాహానికి సహకరించిన మువ్వ గోపి హత్యకై హైదరాబాద్ కు చెందిన పాలంపల్లి విజయకుమార్ కి లక్ష రూపాయలు సుపారీ ఇచ్చినట్టు ఏసీబీ తెలిపారు. సుపారి తీసుకున్న సదరు వ్యక్తులు గోపి హత్య చేసేటందుకు రెక్కీ నిర్వహించినట్టు తిలక్ తెలిపారు .ఆదివారం పట్టణంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ వై వి ఎల్ నాయుడుకు వచ్చిన ముందు ముందస్తు సమాచారం మేరకు మయూరి సెంటర్ వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న సదరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.నిందితులు నుండి నాలుగు కోడి కత్తులను ఒక ద్విచక్ర వాహనంతో పాటు రెండు వేల రూపాయలు నగదును స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసినట్టు ఏసిపి తెలిపారు. ఈ సమావేశంలో సబ్ ఇన్స్పెక్టర్ అభిమన్యు కానిస్టేబుల్స్ గోపాల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి పై ఘోర రోడ్డు ప్రమాదం



**కంచికచర్ల,ఫిబ్రవరి 3 (వార్తాప్రభ) :** కంచికచర్ల 65 జాతీయ రహదారి పెద్దకాలవ సమీపంలో టోల్ ప్లాజా కు చెందిన నీళ్ల వాహనం, ఆగిఉన్న లారీని ఢీకొన్న ప్రమాదంలో లారీ డ్రైవర్ కు తీవ్ర గాయాలు. ఈ ఘటనలో లారీ నడుపుతున్న వ్యక్తి కి ఒక కాలు పూర్తిగా తెగిపోయి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు టోల్ అంబులెన్స్లో నందిగామ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కంచికచర్ల పోలీసులు, హైవే పెట్రోలింగ్ సిబ్బంది ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా మార్గాన్ని పునరుద్ధరించారు

# దోమల నియంత్రణకు ఫ్రాగ్గింగ్ కార్యక్రమం



**విస్సన్నపేట,ఫిబ్రవరి 3 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్ నందు దోమల నియంత్రణకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఫ్రాగింగ్ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఇన్చార్జి మండల విస్తరణ అధికారి హరికృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిన్న రాట్నాలు, ఆరోగ్యాధికారి అశ్విని దత్ హెల్త్ ఉద్యోగులు పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# గుడివాడ వాకర్స్ అసోసియేషన్ వారిచే ఉచిత మెగా వైద్య శిబిరం..



**గుడివాడ,ఫిబ్రవరి 3 (వార్తాప్రభ) :** స్థానిక గుడివాడ పట్టణంలో నీలామహల్ రోడ్ లో గల అల్లం బడి నందు ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ వారిచే విజయవాడ సెంట్ని హాస్పిటల్ వారి యొక్క సహకారంతో మెగా మెడికల్ క్యాంప్ ని నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డివి సత్యనారాయణ, సెక్రటరీ లక్ష్మీనారాయణ రెడ్డి, ట్రెజరర్ చలువాది మోహన్ రావు, పొన్నూరు రామకృష్ణ, జిల్లా గవర్నర్ సనకా సుబ్బారావు, జిల్లా ఎలక్ట్రిక్ గవర్నర్ ఈశ్వర వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ సెక్రటరీ రంగ ప్రసాద్, గోకవరపు సునీల్, వీర శేఖర్, తాత భాస్కర్, జేవీఎస్ కుమారి, దీవెన, మెరుగుమాల రామకృష్ణ, బ్రహ్మయ్య లు గుడివాడలో ఉన్న వాకర్స్ మిత్రులందరరూ వాకర్స్ పిఎస్టి లందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో గుండె నరములు, ఎముకలు జనరల్ మెడిసిన్ కన్ను వివిధ విభాగాలు వారు ఉచితంగా ఈసీజీ ఎకో బిపి బ్లడ్ టెస్ట్ లు మరియు ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమం నకు 224 మంది ధనియాల పేట లీలామహల్ రోడ్ మరియు అనేక ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి ఉచిత వైద్య సేవలను అందుకున్నట్లు ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డివి సత్యనారాయణ తెలియజేశారు.

# గుడివాడలో రోటరీ మెడికల్ క్యాంపు



**గుడివాడ,ఫిబ్రవరి 3 (వార్తాప్రభ) :** స్థానిక కోతి బొమ్మ సెంటర్లోని ప్రభావతి గార్డెన్స్ లో రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ వారీ ఆధ్వర్యంలో కీర్తిశేషులు డా॥ తిపిర్నేని లక్ష్మీ పెరుమాళ్ళు, కీర్తిశేషులు ప్రభావతి మరియు కీర్తిశేషులు చలసాని చౌదరి రాయన్ గార్ల జ్ఞాపకార్థం డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజీ వారి సహకారంతో నిర్వహించిన మెడికల్ క్యాంపులో సుమారు 45 మంది బాధితులు వైద్య సేవలను పొందారు. ఈ క్యాంపులో ఎముకలు మరియు సాధారణ వ్యాధులకు సంబంధించిన విభాగాలకు చెందిన డా॥ సాయినాథ్, డా॥ ఐ.లావణ్య శ్రీ, డా॥ కె.ధనుష్ మరియు డా॥ వి.మనస్వి లు వైద్య సేవలను అందించారు. వైద్య సేవలు పొందిన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి జి.కిరణ్ బాబు, పూర్వ అధ్యక్షులు పి.రామకృష్ణ, బి.శంకరరావు, సభ్యులు ఎ.మహదేవ దేశాయ్, ఎస్. ఉదయ భాస్కర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పార్కును శుభ్రం చేసిన ఆదిత్య కాలేజీ విద్యార్థులు..




**గుడివాడ,ఫిబ్రవరి 3 (వార్తాప్రభ) :** ఫిబ్రవరి 2వ తేదీన గుడివాడలోని అన్న క్యాంటీన్ పక్కన ఉన్న మున్సిపల్ పార్కులో ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో భాగంగా 25 మంది ఆదిత్య ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు స్వచ్ఛ భారత్ హరిత భారతదేశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ చిట్టూరి రవీంద్రబాబు మాట్లాడుతూ పరిసరాలను శుభ్రం చేసుకుంటే కాలుష్యాన్ని అరికట్టవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కార్డినేటర్ జీవన్, వైస్ ప్రిన్సిపాల్ అలియా బేగంతో పాటు విద్యార్థులందరూ పార్కును శుభ్రం చేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అలియా బేగం, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ జీవన్ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాగళం - లక్ష్మణరావు ను గెలిపించండి..

**గుడివాడ,ఫిబ్రవరి 3 (వార్తాప్రభ) :** ఫిబ్రవరి 27 న జరుగనున్న శాసనమండలి ద్వై వార్షిక ఎన్నికలలో కృష్ణా గుంటూరు జిల్లా ల పట్టభద్రుల నియోజకవర్గ పి. డి. య ఫ్. అభ్యర్థి కె.యస్.లక్ష్మణరావు ను గెలిపించాలని సాహితీ స్రవంతి గుడివాడ శాఖ విజ్ఞప్తి చేసింది. స్థానిక శ్రీనివాస సెంటరు లోని వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో సోమవారం జరిగిన విలేఖరుల సమావేశంలో సాహితీ స్రవంతి అధ్యక్షుడు సురేంద్ర, గౌరవాధ్యక్షుడు ఆవిర్నేని వెంకటేశ్వరరావు, కోశాధికారి యలమర్తి కోటేశ్వరరావు, సహాయక కార్యదర్శి వల్లభాపురపు కృష్ణకిషోర్ లు మాట్లాడుతూ నిరంతరం ప్రజాసమస్యలపై గళమెత్తి పోరాడే లక్ష్మణరావు ను గెలిపిస్తే సామాన్యులకు న్యాయం జరుగుతుందన్నారు.

# వెంకటేశ్వర్లు ను పరామర్శించిన వై సీపీ నేత తన్నీరు



**పెనుగంచిప్రోలు,ఫిబ్రవరి 3 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం సుబ్బాయిగూడెం గ్రామానికి చెందిన మారంపుల వెంకటేశ్వర్లు అనారోగ్య కారణంతో వారి నివాసంలో చికిత్స పొందుతున్నారని తెలుసుకొని సోమవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని జగ్గయ్యపేట నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు తెలుసుకున్నారు.

# రాష్ట్రంలో మున్సిపల్ కార్పొరేషన్ ల వైస్ చైర్మన్ ల వేడి ఒకవైపు

## ● విసన్నపేట లో ఎంపీపీ మార్పు సెగలు మరోవైపు



**విస్సన్నపేట,ఫిబ్రవరి 3 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో మున్సిపల్ మరియు కార్పొరేషన్లకు సంబంధించి వైస్ చైర్మన్ లకు సంబంధించి ఎన్నికలు సభ్యుల కిడ్నాప్ లు చలిలో సైతం వేడి పుట్టిస్తుంటే విస్సన్నపేట మండల పరిధిలో ఎంపీపీ మార్పు విషయమై వాతావరణం సెగలు పుడుతున్న వైనం తెలియ వచ్చింది. సోమవారం జరిగిన మండల ప్రజా పరిషత్ అధ్యక్ష ఎన్నికలో మార్పు సమస్య పరిష్కరించేందుకు వీలుగా వైసీపీ ఎంపీటీసీలు కోప్షన్ నెంబర్ తో కలిపి గైర్ హాజరయ్యే విధంగా వైసీపీ పార్టీ మండల నాయకత్వం పథక రచన చేసి విజయం సాధించింది. స్థానిక వెలుగు కార్యాలయంలో ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్ అధ్యక్షతన జరిగిన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎంపీడీవో చిన్న రాట్నాలు మాట్లాడుతూ హాజరు కావలసిన సభ్యులు కోరం కానందున 20 రోజులు పాటు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేసినట్లు మీడియా ప్రతినిధులకు చెప్పారు. మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ మండల అభివృద్ధి కొరకు ఏర్పాటు చేసిన మండల ప్రజా పరిషత్తు సర్వసభ సమావేశంలో ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొనక పోవడం దురదృష్టకరమన్నారు.

# ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు సహకరించాలి..

## ● ఫిబ్రవరి 10 వరకు నామినేషన్లు స్వీకరణ.. ● ఫిబ్రవరి 27న పోలింగ్ మార్చి 3న కౌంటింగ్.. ● జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



**ఏలూరు,ఫిబ్రవరి 3 (వార్తాప్రభ) :** ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్నిరాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కె. వెట్రిసెల్వి కోరారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ విషయమై రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందన్నారు.ఫిబ్రవరి 10 వరకు నామినేషన్లు స్వీకరణ, ఫిబ్రవరి 11న నామినేషన్ల పరిశీలన, ఫిబ్రవరి 13న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని తెలిపారు. ఫిబ్రవరి 27వ తేదీ ఉదయం 8.00 గం. నుండి సాయంత్రం 4.00 గం. వరకు పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం పోలింగ్ ఉంటుందని, మార్చి 3వ తేదీన కౌంటింగ్ ఉంటుందన్నారు. మార్చి 8వ తేదీ నాటికి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని ఆమె వెల్లడించారు. ఈ ఎన్నికలకు సంబంధించి ఏలూరు జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించడం జరుగుతుందన్నారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలో పట్టభద్రుల నియోజకవర్గంలో అల్లూరి సీతారామరాజు, కాకినాడ, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 440 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. వీటిలో 3,15,261 మంది ఓటర్లు ఉన్నారన్నారు. అదే విధంగా ఈ ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉంటుందన్నారు. అదే విధంగా ఇప్పటి వరకు అందిన 8,501 క్లైయిమ్ లు అన్నింటిని పరిశీలించి ఫిబ్రవరి 5వతేదీ లోపు ఇఆర్ఓ నెట్ లో అప్ డేట్ చేయడం జరుగుతుందన్నారు. ఏలూరు డివిజన్ లో 8 మండలాల్లో 37 పోలింగ్ స్టేషన్లు, జంగారెడ్డిగూడెం డివిజన్ లో 10 మండలాల్లో 23 పోలింగ్ స్టేషన్లు, నూజివీడు డివిజన్ లో 2 మండలాల్లో 6 పోలింగ్ స్టేషన్లు ఉంటాయన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితా నాటికి 440 పోలింగ్ కేంద్రాలు ఉండగా వీటికి అనుబంధంగా 16 పోలింగ్ స్టేషన్లను ప్రతిపాధించడం జరిగిందన్నారు. అదే విధంగా కృష్ణా, గుంటూరు పట్టభద్రుల నియోజవర్గాలకు సంబంధించి గుంటూరు జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తారన్నారు.ఏలూరు జిల్లాకు సంబంధించి ఏఆర్ఓగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యం. ముక్కంటి వ్యవహరిస్తారన్నారు. ఏలూరు జిల్లాలో 20 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి ఏలూరు జిల్లాలో 16,077 మంది ఓటర్లు ఉండగా వారిలో 9858 మంది పురుషులు, 6218 మంది మహిళలు, ఒక ట్రాన్స్ జండర్ ఉన్నారన్నారు. ఇందుకు సంబంధించి 20 పోలింగ్ స్టేషన్లకు అధనంగా మరో పోలింగ్ కేంద్రాన్ని ప్రతిపాధించడం జరిగిందన్నారు. 57 క్లైయిమ్ లు స్వీకరించడం జరిగిందన్నారు. సమావేశంలో సహాయ రిటర్నింగ్ అధికారి,జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, నెరుసు నెలరాజు(బిజెపి), ఎస్. అచ్యుత బాబు, యు. బాలానందం,(టిడిపి), ఎస్. సత్యనారాయణ(సిపిఐఎం), సిర్రా భరత్(బిఎస్పీ), ఎస్. కె. భాషా (ఆమ్ ఆద్మీ), ఎస్. ఆదిశేషు(సిపిఎం) తదితరులు పాల్గొన్నారు.


**IN THE COURT OF THE VII ADDITIONAL CIVIL JUDGE (SENIOR DIVISION) AT VIJAYAWADA**

I.A.No.907/2024
IN
O.S.No.225/2024

Between :
**Vemula Ravindra Babu** ----Petitioner/Plaintiff
And
**Baliboina Siva Prasad and others** ---- Respondents/Defendants

To
Gangula Srinivas, S/o. Late. Atchaiah, Hindu, Aged about 54 years, R/o. Door No.2-133, Gangula Street, Near State Bank of India, Tadikalapudi Village, Kamavarapukota Mandal, West Godavari District-534452. (Respondent No.3)

Please take notice that the above named petitioner/plaintiff got filed the above numbered petition against you and others and the same stands posted to 10.02.2025 for your appearance.

Therefore, you are hereby directed by this notice to appear before this Court on the above said date at 10.30 a.m., in person or through your advocate to answer the said petition. Else, the matter will be decided in your absence.

**(BY ORDER OF THE COURT)**
Sd/-
**GOLI NARASIMHA RAO**
**GOLI RAMA DEVI**
ADVOCATES
D.No.32-13/1-3
ANJAIAH STREET
NEAR SIVALAYAM
MOGALRAJPURAM
VIJAYAWADA-10.



**IN THE COURT OF THE VII ADDITIONAL CIVIL JUDGE (SENIOR DIVISION) AT VIJAYAWADA**

O.S.No.225/2024

Between :
**Vemula Ravindra Babu** ----Plaintiff
And
**Baliboina Siva Prasad and others** ---- Defendants

To
Gangula Srinivas, S/o. Late. Atchaiah, Hindu, Aged about 54 years, R/o. Door No.2-133, Gangula Street, Near State Bank of India, Tadikalapudi Village, Kamavarapukota Mandal, West Godavari District-534452. (Respondent No.3)

Please take notice that the above named plaintiff got filed the above numbered suit against you and others and the same stands posted to 10.02.2025 for your appearance.

Therefore, you are hereby directed by this notice to appear before this Court on the above said date at 10.30 a.m., in person or through your advocate to answer the said suit. Else, the matter will be decided in your absence.

**(BY ORDER OF THE COURT)**
Sd/-
**GOLI NARASIMHA RAO**
**GOLI RAMA DEVI**
ADVOCATES
D.No.32-13/1-3
ANJAIAH STREET
NEAR SIVALAYAM
MOGALRAJPURAM
VIJAYAWADA-10.



**మహారాజశ్రీ రెండవ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు, విజయవాడ**

IP.No : 14/2024

Between :
షేక్ అల్లాబక్ష్ ----పిటీషనర్
మరియు
షేక్ సురేష్‌బాబు మరియు ఇతరులు ----రెస్పాండెంట్స్

**నోటీస్ టు, రెస్పాండెంట్ నెం.2, 5 మరియు 6**

**R-2 :** షేక్ అహ్మద్, S/o షేక్ ఇబ్రహిం, R/o D.No.16-52, శాంతినగర్, కానూరు, విజయవాడ (రూరల్) - 520007

**R-5 :** కె.శ్రీనివాసరావు, S/o RajaRao, R/o. C1-5 అపార్ట్‌మెంట్, Flot GF-5, అజిత్‌సింగ్‌నగర్, విజయవాడ-520015

**R-6 :** ఆర్.కుటుంబరావు, ఎస్.బాబురావు, R/o. D.No.30-24-110, చుట్టగుంట, విజయవాడ-520004

పిటీషనర్ రెస్పాండెంట్స్ పైన పిటీషన్ వేసి యున్నారు. పిటీషన్లో మీ యొక్క హాజరు నిమిత్తము కోర్టు వారు అనేక పర్యాయములు నోటీసులు పంపినను, మీరు తీసుకోనందున మీకు నోటీసు నిమిత్తము కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము పై నెంబరు కేసు ది.18-02-2025వ తేది వాయిదా ఉన్నదని, ఈ పత్రిక ముఖముగా తెలియపరుస్తూ సదరు తేది అనగా ది. 18-02-2025వ తేదిన ఉదయం 10.30గం॥లకు మీరు కాని, మీ తరపున అడ్వకేటు ద్వారా గాని పై కోర్టు వారి ముందు హాజరై మీ తరపున వాదనలు విన్నవించుకొనవలెను. లేని యెడల పైన తెలిపిన కేసులో మీ పరోక్షమున పై దావాని విచారించి తీర్మానించెదరని తెలియజేయడమైనది.

**(మహారాజ శ్రీ కోర్టు వారి అనుమతితో)**
**ఇట్లు**
**సుంకర లోకేష్**
**అడ్వకేట్, విజయవాడ**
**సెల్ నెం. 9948774256**

విజయవాడ
ది.3-2-2025


# చైర్మన్ ఎన్నిక వాయిదా వేయడం దేనికి సంకేతం..?

## ● ఎమ్మెల్సీ డా: మొండితోక అరుణ్ కుమార్



**నందిగామ,ఫిబ్రవరి 3 (వార్తాప్రభ) :** వైసీపీ కౌన్సిలర్లను తెలుగుదేశం పార్టీలోకి తీసుకొని సంఖ్యాబలం పెంచుకున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మున్సిపల్ చైర్మన్ ను ఎంపిక చేసుకోలేక సమావేశాన్ని వాయిదా వేసుకోవటం దేనికి సంకేతం..?అని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితో అరుణ్ కుమార్ ప్రశ్నించారు. సోమవారం స్థానిక ఎమ్మెల్సీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మొండితో అరుణ్ కుమార్ మాట్లాడుతూ చైర్మన్ పదవి కోసం దేశం పార్టీ కౌన్సిలర్లు ఎమ్మెల్యేను కాదని లాబీయింగ్ చేయడం ఎన్నిక వాయిదాకు ప్రధాన కారణం అని అన్నారు.ఈ సంఘటనతో స్థానిక నాయకత్వం ఎమ్మెల్యే చేతులు దాటి వేరే నేతల చేతుల్లోకి వెళ్లిపోయిందని అరుణ్ అన్నారు.ఈ సమావేశంలో వైసీపీ కౌన్సిలర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు హంసలదీవి ముస్తాబు



**కోడూరు,ఫిబ్రవరి 3 (వార్తాప్రభ) :** నూతన శోభతో హంసలదీవి క్షేత్రం కళకళలాడుతుంది. రాష్ట్రంలో వైష్ణవాలయాల్లో ప్రసిద్ధిగాంచిన హంసలదీవి రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామివారి ఆలయాన్ని బ్రహ్మోత్సవాలకు సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. ఈనెల 10 వ తేదీ నుంచి ఆలయంలో స్వామివార్ల బ్రహ్మోత్సవాలు జరగనుండగా, అందుకు సంబంధించిన ఏర్పాట్లను ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఆలయంతో పాటు రాజగోపురం, కల్యాణవేదిక,దేవతామూర్తుల విగ్రహాలను నూతన రంగులతో ముస్తాబు చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆలయ రాజగోపురం ఆలయానికి మల్టీ కలర్స్ రంగులను వేయడంతో మరింత జీవకళ ఉట్టిపడుతుంది. ఆలయ ప్రాంగణంలో నూతనంగా వాహనశాల, ఆఫీస్ రూమ్ను నిర్మిస్తున్నారు. రాత్రి వేళ ఆల యంలో నిద్ర చేసే వారి కోసం ప్రత్యేక గదులను కూడా సమకూ రుస్తున్నారు. ఆలయం ముందు భాగంలో షెడ్ను ఏర్పాటు చేశారు. ఆలయం పక్కనే ఉన్న కోనేరు (చెరువు)ను కూడా సిసి రోడ్ నిర్మాణం చేసి అభి వృద్ధి చేస్తున్నారు.

# డెమొక్రటిక్ పి ఆర్ టి యు ప్రాంతీయ సమావేశం.. పాల్గొన్న రాష్ట్ర నాయకులు..

## ● పదో తరగతి విద్యార్థులకు అత్యంత విలువైన స్టడీ మెటీరియల్స్ అందజేత.





**కైకలూరు,ఫిబ్రవరి 3 (వార్తాప్రభ) :** కైకలూరు, కలిదిండి, మండవల్లి మండలాల డెమొక్రటిక్ పిఆర్టియు ప్రాంతీయ సమావేశం రెండు ప్రధాన విషయాలపై చర్చ జరిగింది. సోమవారం జరిగిన ఈ సమావేశం కు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి వెంకటేశ్వరరావు, ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆజాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా కైకలూరు మండల నూతన అధ్యక్ష కార్యదర్శులుగా విశ్వనాధుని రామోజీ ఎస్జీటీ ఎంపీపీస్ గోనెపాడు మరియు దండు హరిబాబు ఎస్ ఏ -జడ్ పిహెచ్ ఎస్ భుజబలపట్నం లను రాష్ట్ర మరియు జిల్లా ప్రధాన కార్యదర్శుల అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అదే విధంగా టెన్త్ క్లాస్ స్టడీ మెటీరియల్ ను పంపిణీ చేయడం జరిగింది. ప్రతి హైస్కూల్ కి ఈ మెటీరియల్ అందించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందనీ నాయకులు పేర్కొన్నారు. ఎంతో వ్యయ ప్రయాసల కూర్చి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి శ్రీను సేవాదళ్ రూపంలో ప్రభుత్వ పాఠశాల బలోపేతానికై మంచి నిపుణులైన ఉపాధ్యాయులతో ఈ మెటీరియల్ ని (ఆల్ ఇన్ వన్ అన్ని సబ్జెక్టులు కలిపి) ఉండేటట్టుగా మూడేసి మోడల్ పేపర్లు ఉండేటట్టుగా వి వి.వి ఇంపార్టెంట్ మెటీరియల్ ని తయారు చేయించి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులతో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు జీవీఎస్ రామాంజనేయులు,జిల్లా కార్యదర్శులు జి. సముద్రుడు, టి. బలరామ్, పి.వి.సుబ్రహ్మణ్యం, తాజా మాజీ అధ్యక్షులు డి జయరామ్,జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్ ఫణికుమార్, ఏం శివాజీ,ఎన్.రామారావు మండవల్లి ప్రధాన కార్యదర్శి కె వెంకటేశ్వరరావు, కలిదిండి కార్యవర్గ సభ్యులు ఎం రామారావు ఇతర ఉపాధ్యాయులు హాజరయ్యారు.

# హిందూ చైతన్య వేదిక కృష్ణాజిల్లా అధ్యక్షుడిగా నాదెళ్ళ కోటేశ్వరరావు



**పెడన,ఫిబ్రవరి 3 (వార్తాప్రభ) :** హిందూ చైతన్య వేదిక కృష్ణా జిల్లా అధ్యక్షునిగా నాదెళ్ల కోటేశ్వరావుని నియమిస్తున్నట్లు రాష్ట్రీయ స్వయం సేవక్ హిందూ చైతన్య వేదిక ప్రాంత సహ సంయోజక్ అంబటి మారుతీరావు తెలిపారు. ఈ మేరకు ఈ కార్యక్రమము శ్రీ గంగా పార్వతీ సమేత అగస్త్యేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణం లో వేదమండపం లో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి వేదిక పై బి. సుజయ్ విభాగ ప్రచారక్, సిహెచ్ . కనకదుర్గ ప్రాంత కార్యకారిణి (ఆర్థిక ) మరియు రాష్ట్ర కార్యవర్గ ప్రముఖులందరూ విచ్చేశారు. ఈ సందర్భంగా వారందరూ మాట్లాడుతూ నాదెళ్ళ కోటేశ్వరరావు ని కృష్ణాజిల్లా సంయోజక్ (అధ్యక్షులు )గా నియమించి హిందూ చైతన్య వేదిక కృష్ణాజిల్లా బాధ్యతలు అప్పగించటం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ తాపై ఎంతో నమ్మకంతో బరువు బాధ్యతలు హిందూ ధర్మాన్ని కాపాడటానికి, సనాతన ధర్మాన్ని రక్షించడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు గూడూరు అగస్త్యేశ్వర శర్మ కోటేశ్వరరావుకు ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వివిధ ప్రాంతాల హిందూ బంధువులు అందరూ కూడా కోటేశ్వరరావుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మచిలీపట్నం, పెడన, గుడివాడ, ఉయ్యూరు, డివిజన్ల ప్రాంతాలనుండి హిందూ బంధువులు పాల్గొన్నారు.

# ఈ ఓ ఆర్ డి గా బాలకృష్ణ



**పెడన,ఫిబ్రవరి 3 (వార్తాప్రభ) :** మండల ప్రజా పరిషత్ విస్తరణ గ్రామీణాభివృద్ధి అధికారిగా ఏ బాలకృష్ణ నియమితులయ్యారు.ఈ మేరకు అయన సోమవారం విధులలో చేరటం జరిగింది.

# రీసర్వే అత్యంత పారదర్శకంగా జరగాలి

## ● ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా రీసర్వే సజావుగా నిర్వహించాలి ● జంగాలపల్లి గ్రామంలో భూముల రీసర్వే ను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ





**మైలవరం,ఫిబ్రవరి 3 (వార్తాప్రభ) :** అత్యంత పారదర్శకంగా, ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా రీసర్వే ప్రక్రియ ను సజావుగా నిర్వహిం చాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు.సోమవారం మైలవరం మండలం, జంగాలపల్లి గ్రామంలో కలెక్టర్ లక్ష్మీశ పర్యటించి భూముల రీసర్వే ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఫీల్డ్ గ్రౌండ్ ట్రూతింగ్(భూమిపై కచ్చితత్వం) పనులు ఏ మేరకు జరుగు తున్నాయో క్షుణ్ణంగా పరిశీలించారు. రైతులతో నేరుగా మాట్లాడి భూములరీసర్వే విషయమై వారికి గల అనుమానాలు నివృత్తి చేశారు.ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా కచ్చితమైన రికార్డులు అందించేందుకు అధికారులు, సిబ్బంది కృషిచేయాలని ఆదేశించారు. గ్రామంలోని ప్రతి రైతుకు వారి పొలాల సర్వే నిర్వహణ విషయాన్ని నోటీసు ద్వారా తప్పనిసరిగా తెలియచేయాల న్నారు.అలాగే ఫీల్డ్‌లో రోవర్, ట్యాబ్ ఏవిధంగా పని చేస్తున్నాయో రైతులకు అవగాహన కల్పించారు.గ్రామంలోని రైతులు అందరితో ఒక వాట్సప్ గ్రూప్ ను క్రియేట్ చేయించి అందులో గ్రామం లో జరిగే రీసర్వే వివరాలను ఎప్పటి కప్పుడు పోస్ట్ చేసి రైతులకు తెలియజే యాలని సిబ్బందికి సూచించారు.రీసర్వే చేయడం ద్వారా రైతులకు ఏవిధమైన కచ్చితమైన కొలతలతో మున్ముందు రికార్డులు అందుబాటులోకి వస్తాయో కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కార్యక్రమం లో స్థానిక తహశీల్దార్ అబ్దుల్ దరియా జంగాలపల్లి గ్రామ రైతులు, అసిస్టెంట్ డైరెక్టర్ (సర్వే, ల్యాండ్ రికార్డ్స్) టి.త్రివిక్రమరావు,రెవెన్యూ, సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెడన రోడ్డు ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇప్పించండి



**బంటుమిల్లి,ఫిబ్రవరి 3 (వార్తాప్రభ) :** బంటుమిల్లి మండలం అర్తమూరు దళితవాడకు చెందిన పెయింటర్స్ బాపట్ల విజయచంద్ర పాలపర్తి శాంతరాజు పీతల అజయ్ అనువారు గత నెల 30వ తేదీన మచిలీపట్నం నుంచి ఇంటికి వస్తుండగా జాతీయ రహదారి 216 పెడన బైపాస్ వద్ద వీరిని లారీ ఢీ కొట్టిన ప్రమాద ఘటనలో వీరు అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెలిసినదే! విషయం తెలుసుకున్న కృష్ణా జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి. గోపాల్ రావు ఆఫీస్ బేరర్ కొమ్మలపాటి రవి బంటుమిల్లి పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కొమ్మలపాటి శ్రీను కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు ఆదివారం నాడు మృతుల కుటుంబాల వారిని పరామర్శించి తమ ప్రగాఢ విచారాన్ని వ్యక్తం చేశారు ఇటువంటి ప్రమాదాలు జరిగినప్పుడు యూనియన్ ఐడి కార్డు లేకపోతే సంక్షేమ బోర్డు నుండి ఎటువంటి సహాయం పొందలేరని విచారం వ్యక్తం చేశారు ప్రతి ఒక్కరు యూనియన్ ఐడి కార్డు కలిగి ఉండాలని ఐడి కార్డు ఉంటేనే సంక్షేమ బోర్డులను సంక్షేమ పథకాలు అందుతాయని వారు తెలియజేశారు ఇదిలా ఉండగా స్థానిక పెడన శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ను ఆయన స్వగృహమునందు అర్తమూరు దళితవాడ గ్రామస్తులు కలిసి చనిపోయిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం ఎక్స్‌గ్రేషియా ఇప్పించాల్సిందిగా విన్నవించారు ప్రమాద విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే ముందుగా విచారం వ్యక్తం చేశారు తదుపరి ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి బాధిత కుటుంబాలకు తగు న్యాయం చేస్తానని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ సానుకూలంగా స్పందించారు

# వైయస్ జగన్‌మోహన్ రెడ్డి కి ఘనస్వాగతం పలికిన అప్పిడి



**విజయవాడ,ఫిబ్రవరి 3 (వార్తాప్రభ) :** మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకులు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి కి గన్నవరం విమానాశ్రయంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అప్పిడి కిరణ్‌కుమార్‌రెడ్డి సోమవారం సాయంత్రం ఘన స్వాగతం పలికారు.లండన్ పర్యటన అనంతరం విజయవాడ వస్తున్న జగన్‌మోహన్ రెడ్డి ని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.ఆయన కుమారుడు అప్పిడి సాయి మోహన్‌రెడ్డి ని వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి కి పరిచయం చేశారు. ఈ సందర్భంగా జగన్‌మోహన్ రెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డిని ఆత్మీయంగా పలకరించారు.

# ఎన్నాళ్ళు....? ఈ దుస్థితి.....!





**జి.కొండూరు,ఫిబ్రవరి 3 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా,జి.కొండూరు మండలంలోని కందులపాడు వద్ద బుడమేరు వాగుపై నిర్మించిన వంతెన కూలిపోవాడంతో పక్కనే రూ.55 లక్షల నిధులతో లోలెవల్ చప్ట నిర్మించారు. అది కూడా దెబ్బతినడంతో మరో రూ. 13 లక్షలతో మరమ్మత్తులు చేయించారు.అయినా ఫలితంలేదు.ఇటీవల గుడమేరు వాగు తీవ్ర ఉగ్రరూపం దాల్చడంతో వంతెన,లోలెవల్ చప్ట లకు మరోసారి పెద్ద గండ్లు పడ్డాయి.స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు ప్రమేయంతో గండ్లు పూడ్చి వాహనాల రాకపోకలను పునరుద్దించా రు.అయితే ఓవర్ లోడు తో భారీ వాహనాలు నిత్యం ప్రయాణించడంతో లోలెవల్ చప్ట కు రెండువైపులా అప్రోచ్ లు దెబ్బతిన్నాయి.ఈ అప్రోచ్ లపై పెద్ద గుంటలు ఏర్పడి బండ రాళ్లు బయట పడ్డాయి.దీంతో ఈ చప్టపై ప్రయాణం వాహనదారులకు నరకప్రాయంగా మారింది.అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం పట్ల సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188